


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు 10


భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా

## ఎన్నికల అధికారులు విధులు నిర్వర్తించాలి

- సెక్టార్ అధికారులు ,బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల సమన్వయంతో పని చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిక్కచ్చిగా, సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిహెచ ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ సెక్టార్ అధికారులు , బూత్ స్థాయి అధి కారులు, సూపర్ వైజర్ల ను ఆదేశించారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నియో జకవర్గానికి సంబంధించిన సెక్టార్ అధికారు లుబూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల కు బంజారాహిల్స్ లోని బంజారా భవన్ లో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్య క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ బూత్ స్థాయి అది ,కారులు, సూపర్ వైజర్ల కు సంబంధించిన విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించిఅవగాహన కల్పించారు. మిగతా 2లో

## నగర పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు

### -సలహాలు అందజేసిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి.సి. సజ్జనర్ మొట్ట మొదటిసారిగా బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని తన కార్యాలయంనుంచి లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసు అధికారులతో ప్రత్యేకంగా వీడి యో కాన్ఫరెన్స్‌ను నిర్వహించి, పోలీసు అధికార, సిబ్బందికి సలహాలు,సూచనలు,దిశా,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసులకు తగిన సూచనలు చేశారు. హైదరాబాద్ నగర పోలీసులు గత ఆరు నెలలుగా తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించినందుకు వారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. నగర పోలీసులు నేడుసైతం ఇదే పద్ధతిని కొనసాగించి, పట్టుదల,కృషితో విధులు నిర్వహించి పోలీస్ శాఖలో మంచి పేరును తీసుకురావాలన్నారు. దేశంలోనే అతి పురాతనమైన ,ఎంతో పేరుగల హైదరాబాద్ కమీషనరేట్ ప్రతిష్టను మరింత పెంచాలని, అందుకు మనమందరం సమన్వయంతో పనిచేసి,తెలంగాణ రాష్ట్రానికికూడా ఎంతో మంచి పేరు వస్తుందన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తే ప్రత్యేకంగా గుర్తించి,ప్రశంసిస్తామని, విధి నిర్వహణలో ఏవరైనా నిర్లక్ష్యంగ వ్యవహారిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవ ని, కొందరు సిబ్బంది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం క్షమించరానిదని ఆయన హెచ్చరించారు. పోలీసు సిబ్బంది శాఖకు వెన్నెముక లాంటివారని,మీరు నిత్యం ప్రజలతో మమేకమై, మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ఫిర్యాదుదారులపట్ల సరైన రీతిలో స్పందించినప్పుడే ప్రజలకు పోలీసులమీద మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు. మన ప్రవర్తనే డిపార్టుమెంట్ ఇమేజ్‌ను నిర్ణయిస్తుందని, వృత్తి నైపుణ్యంతో ప్రామాణిక కార్యచరణ విధానాలను పాటిస్తూ పనిచేయాలని ఆయన సూచించారు. విధి నిర్వహణతోపాటు మానవతాధృక్పథంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన సిబ్బందిని ప్రత్యేకంగా ప్రొత్సహించడానికి ప్రత్యేకంగా "ఏక్స్‌ట్రా మైల్ రివార్డు" అనే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని, ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఉత్తమ సిబ్బందిని గుర్తించి, ప్రశంసా పత్రాన్ని,రివార్డుతో ఘనంగా సత్కరిస్తామన్నారు. మిగతా 2లో

## వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం...

### నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను, సైడ్ వాల్స్ నిర్మాణం,నాల విస్తరణ పనులను శనివారం ఎస్ఎన్‌డిపి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. నాలాల విస్తరణ పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,డీఈ ధీరజ్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , తదితరులు ఉన్నారు.



## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నాణ్యమైన సాంకేతిక వృత్తి విద్యను అందించాలి

### -జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ ముషీరాబాద్‌లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లద్వారా సాంకేతిక వృత్తి విద్య కోర్సులను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని పొందాలన్నారు. మిగతా 2లో

సూర్య
www.suryaa.com
ఆదివారం
12 అక్టోబర్ 2025

# నగర పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు

**మొదటిపేజీ తరువాయి...** ప్రజలతో మమేకమై పనిచేస్తూ పోలీసు అధికారులు,సిబ్బంది అందరు వివిధ కార్యకాలపాలపై సమాచారాన్ని సేకరించాలని,హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా మార్చడానికి అందరు కల్సికట్టుగా పనిచేయాలని, డ్రగ్స్ కేసులను లోతుగా ధర్యాప్తుచేసి,దోషులకు కఠిన శిక్షలు పడేవిధంగా చూడాలన్నారు. మహిళలు,చిన్నారు జోలికి వస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవనే భావన నేరస్తుల్లో కలిగేవిధంగా అన్ని విభాగాలతోపాటు షీ టీమ్సకూడా పనిచేయాలన్నారు. నగరంలో ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి ట్రాఫిక్ పోలీసులు వినూత్న ఆలోచనలు చేయాలని, మెరుగైన పోలిసింగ్‌కోసం మీ విలువైన సలహాలను,సూచనలను నేరుగా తనకు తెలియ జేయవచ్చని,అందుబాటులో ఉన్న సాంకేతికతను,వనరులను సమర్థవంతంగా వాడుకుని మరిన్ని కేసులను ఛేదించాలన్నారు. సిబ్బంది పని ఒత్తిడితో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ఇటీవల మాదన్నపేట్ పోలీస్ స్టేషన పరిధిలో చోటుచేసుకున్న చిన్నారి హత్య కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించిన ఎస్.ఐ.లు సుధాకర్,శోభ,సాయికాంత్,శివమార్,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నిరాశ్రయులైన కొందరిని ఆదరించి, అమ్మ-నాన్న ఆశ్రమానికి తరలించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి, అడ్మిన్ ఎస్.ఐ. నిరంజన్,ఏ.ఎస్.ఐ. ధర్మేందధర్ లనుకూడా ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో 30 ఏళ్ళ తర్వాత నిందితుడిని అరెస్టు చేయడంలో కీలక పాత్రను పోషించిన ఫిలింనగర్ పి.ఎస్. హెడ్ కానిస్టేబుల్ విజయ సుధాకర్,కానిస్టేబుల్ సురేందర్‌లనుకూడ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సి.పి. పరిమళ హనా నూతన్, స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు,హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తిలు ప్రత్యక్షంగా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా అడిషనల్ సి.పి. ఎం. శ్రీనివాసులు, నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవిస్‌లతోపాటు ఇతర డి.సి.పి.లు,కానిస్టేబుల్ స్థాయినుంచి అడిషనల్ డి.సి.పి.స్థాయి వరకు అధికారులు వ ర్చువల్‌గా హాజరయ్యారు.

## తాత్కలిక క్రాకర్స్ లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు దీపావళి పండుగను పురస్కరించుకునిశనివారం నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ ఆధ్వర్యంలో తాత్కలికంగా క్రాకర్స్ లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. రాశ్మి పెరుమల్ వారినుద్దేశించి మాట్లాడుతూ క్రాకర్స్ లైసెన్స్‌దారులు తమ దుకాణాలవద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండ పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించవద్దని ఆమె హెచ్చరించారు. క్రాకర్స్ లైసెన్స్‌దారులు తప్పనిసరిగ్గా తమ దుకాణాలవద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండ భద్రత ప్రమాణాలను పూర్తిగా పాటించాలని, అగ్ని ప్రమాదాలకు దారితీసే వాటిని దుకాణాల్లో ఏమాత్రం నిల్వ ఉంచవద్దని,అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పూర్తి జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. తాత్కలిక లైసెన్స్‌కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పని సరిగ్గా బల్దియా,అగ్నిమాపక శాఖ అధికారులనుంచి, స్థలం యాజమానినుంచికూడ ఎన్.ఓ.సి. డిక్లరేషన్ తీసుకోవాలని,గతంలో తీసుకున్న లైసెన్స్ పత్రాలన్ని జతపర్చి సమర్పించాలని, ఏమాత్రం ఇందులో ఏలాంటి పత్రాలు లేకపోతే,వారి దరఖాస్తులను తిరస్కరిస్తామన్నారు. ఈ దుకాణాలు జనవాసాలకు,వ్యాసార స్థలాలకు దూరంగా, నిర్మానుష్యమైన స్థలాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని, సిగరేట్లను తాగకుండా చూసుకోవాలని, విద్యుత్ వైర్లుకూడ ఎంతో పకడ్బందిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాలవద్ద తప్పని సరిగ్గా మంచినీరు,ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని,అగ్ని ప్రమాదం సంభవిస్తే,ఫైర్ సేఫ్ట్ కిట్‌లనుకూడ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్రాకర్స్ దుకాణాదారులు తప్పని సరిగ్గా పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను తు.చ.తప్పకుండ పాటించాలని,ఏమాత్రం నిర్లక్ష్యం చేసి,క్రాకర్స్ దుకాణాలవద్ద ఏలాంటి ప్రమాదం సంభవించిన సంబంధిత క్రాకర్స్ దుకాణాదారులమీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి.సి.పి. రాశ్మి పెరుమల్ హెచ్చరించారు.

## పోలే చంద్రశేఖర్‌కు ఐనాల వినయ్ పటేల్ నివాళులు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః అమెరికా డల్లాస్‌లో గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో మృతి చెందిన పోలె చంద్రశేఖర్ మృత దేహానికి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్ నివాల్లు అ ర్పి ం చా ర ు . బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీలోని పోలే నివాసానికి ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలతో కలిసి వెళ్లిన వినయ్ పటేల్ నివాళ్లు అర్పిస్తు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన విధ్యార్డులకు రక్షణ లేకుండా పోయిందని, అత్యంత బాదాకరమన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ నివాసులు మిద్దెల మల్లారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గృహప్రవేశ మహోత్సవానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై మిద్దెల మల్లారెడ్డికి నూతన గృహప్రవేశ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ శేఖర్, స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి.వో.డబ్ల్యు రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు వాయిదా

▸▸ అక్టోబర్ 17, 18వ తేదీలలో జరుగుతాయి

▸▸ పి.వో.డబ్ల్యు అధ్యక్షులు అనసూయ



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః అక్టోబర్ 11,12వ తేదీలలో నల్లగొండ పట్టణంలో జరగ వలసిన ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు స్థానిక సంస్థల ఎన్నికల అనిశ్చితి, కోర్టు తీర్పు వంటి గందరగోళాల కారణాల వలన వాయిదా పడ్డాయని సంఘం అధ్యక్షులు జి.అనసూయ తెలిపారు. తిరిగి శిక్షణా తరగతులను అక్టోబర్ 17, 18వ తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని అక్టోబర్ 17,18లలో జరిగే శిక్షణా తరగతులకు అన్ని జిల్లాల నుండి మహిళా నాయకులు హాజరు కావాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అనసూయ, అందె మంగలు కోరారు.

# పురస్కారం..!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ కు డా. సాలూరి రాజేశ్వర రావు 103 వ జయంతిని పురస్కరించుకుని సాలూరి ప్రతిభా పురస్కారాన్ని రసమయి సంస్థ ప్రధానం చేసింది.త్యాగరాయగానసభలో సంస్థ వ్యవస్థాపకులు డా. ఎం కే రాము తో పాటు జస్టిస్ బి.చంద్ర కుమార్ దా.సముద్రాల వేణుగోపాలా చారి తదితరులు పాల్గొన్నారు.

### భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా

## ఎన్నికల అధికారులు విధులు నిర్వర్తించాలి

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆయన వీరిని ఉద్దేశించి మాట్లాడారు...కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.

ఎలాంటి ప్రలోభాలకు తలోగద్దన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత,పారదర్శక ఎన్నికలు జరిగేలా పూర్తి సహకారం అందించాలన్నారు.

బూత్ లెవెల్ అధికారులు చేయాల్సిన పనిని సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ఉన్నతాధికారులకు క్రమం తప్పకుండా సకాలంలో రిపోర్ట్ లు అందజేయాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పై అధికారులను సంప్రదించిన గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా తమ వంతు సహకారం అందించాలన్నారు.

ఎన్నికల అధికారులపై కంప్లైంట్ రాకుండా చూసు కోవాలన్నారు. ఏదైనా ఉల్లంఘనలు జరిగినట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి సాయిరాం,చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ సునంద తదితరులు పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారి కార్యాలయంను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి %-% నామినేషన్ ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలిఈ నెల 13 వ తేదీన జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల , ఆరోజు నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవ్వనుండడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయంను జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ శనివారం సందర్శించారు.

ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సన్నద్ధతను ఆర్వో , ఏ ఆర్ ఓ లతో సమీక్షించారు.నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ఈ సి ఐ నిబంధనలకు లోబడి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి పి సాయిరాం కు సూచించారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నాణ్యమైన సాంకేతిక వృత్తి విద్యను అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** నేటి పోటీ ప్రపంచానికి అను గుణంగా జిల్లాలో ఉన్న అడ్వాన్స టెక్నాలజీ సెంటర్స్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన వృత్తి విద్య కోర్సులను అందిం చడం జరు గుతుం దన్నారు. ఏ.టి.సి. నందు మిషినింగ్ టెక్నిషియన్,ఇంజనీరింగ్ డిజైన్ టె క్ని షి య న్ , వ ర్చు వ ల్ ఏనాలసిస్ డిజైనర్, ఇండ స్ట్రియల్ రోబో టిక్స్,డిజిటల్ మ్యాను ఫ్యాక్చుయరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఏలక్ట్రికల్ వెహికల్స్ ,ఆటోమేషన ప్రాసెస్ కంట్రోల్ ఆరు ట్రేడ్స్‌లలో విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు ఏటిసి ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజిల్ మెకానిక్, మోటర్ మెకానికల్ వభాగాలను సందర్శించి,వివిధ యంత్రాలద్వారా తయారుచేసిన పరికరాలను పరిశీలించి విద్యార్థుల్ని ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఏ.టి.సి. ప్రిన్సిపల్ రాధాకృష్ణమూర్తి,తహసిల్దార్ ఏ. చందన,టెక్నికల్ ఆఫీసర్లు విశ్వ పాలక్‌రెడ్డి,ఎం.డి. ఆసిఫ్, కార్తిక్‌కుమార్, మోహన్‌బాబు,విజయ్‌కుమారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 12వ తేదిన ఉప జాతీయ రోగ నిరోధక దినోత్సవం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు హైదరాబాద్ జిల్లాలో పల్స్ పోలియో రోగ నిరోధక కార్యక్రమంను అక్టోబరు,12వ తేదిన నిర్వహించబడుతుంది. 28వ ఏటా పల్స్ పోలియో రోగ నిరోధక కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశంలో చివరిసారిగా పోలియో కేసు 2011 జనవరి,13న పశ్చిమ బెంగాల్‌లో రుఖ్సార్ అనే బాలికలో గుర్తించబడింది. 2008లో ఒక వైల్డ్ పోలియో వైరస్ కేసు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈస్ట్ గోదావరి జిల్లా కాకినాడలోని ఏల్లిమొగ్గ గ్రామంలో గుర్తించబడింది. తెలంగాణ రాష్ట్రంలో చివరి పోలియో కేసు 2007లో నల్గొండ జిల్లాలో,హైదరాబాద్ నగరంలో 1998లో నమోదైంది. 2012లో దేశంలో పోలియో ఎండెమిక్ దేశాల జాబితానుంచి తొలగించబడింది. 2014 మార్చి,27న భారతదేశం ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా పోలియో రహిత దేశంలో గా ప్రకటించబడింది. 2016లో హైదరాబాద్ జిల్లా టిఓపివినుంచి బిఓపివికు మార్పు చేసుకుంది, ఐపివినుకూడా ప్రవేశపెట్టిబడింది. 2025అక్టోబరు,12న బూత్ స్థాయి రోగ నిరోధక దినోత్సం,అక్టోబరు,13,14,15 తేదిల్లో బూత్ దినాల పోలియో డ్రాప్స్ తీసుకుని పిల్లలకు ఇంటినుంచి ఇంటింటి ప్రచారం ద్వారా టీకాలు వేయడం జరుగుతుంది. హైదరాబాద్ జిల్లాలో 45,83,890 జనాభా ఉండగా, అందులో జీరోనుంచి ఐదు సంవత్సరాల వయస్సుగల పిల్లలు 5,17,238 మంది ఉన్నారు. ఈ పిల్లలకు,కొత్తగా పుట్టిన శిశువులను కూడా కలుపుకుని మౌళిక పోలియో టీకా ఇవ్వబడుతుంది.

# గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ 18వ స్టోర్ ను ప్రారంభించిన మిరాయ్ హీరోయిన్ రీతికా నాయక్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని మిరాయ్ హీరోయిన్ రీతికా నాయక్, ప్రియాంక తో కలిసి భారతదేశపు అతిపెద్ద వెండి ఆభరణాల గమ్యస్థానం గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ 18వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రితిక మాట్లాడుతూ ఇక్కడ కలెక్షన్స్ చాలా బాగున్నాయి ఎంతగానో నచ్చాయి సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు ఇపుడు చందానగర్ లో స్టోర్ ను పెట్టారు జ్యువెలరీ కలెక్షన్స్ లో గోయాజ్ ఎపుడూ ప్రత్యేకమని తెలిపారు. గోయాజ్ అదినేత ప్రియాంక మాట్లాడుతూ ఈ స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ కోసం షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని వివాహ, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు అందుబాటులో ఉండడం తో పాటు దీవాలీ, వెడ్డింగ్ సీజన్ సందర్భంగా తమ స్టోరీ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాము అని తెలిపారు. ఈ ఆఫర్లు అక్టోబర్ 11 నుండి 26 వరకు అందుబాటులో ఉంటాయి: రూ. 1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితంరూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం. రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం, అని గోయాజ్ వారు ప్రకటించారు.

# రీజెన్సీ ప్రీమియర్ లీగ్‌లో ఐఐహెచ్ఎంసీఏ విజేత

**- విజేత జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి అందజేత**




హైదరాబాద్, మేజర్ న్యూస్: రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ 'ఆర్‌పీఎల్ – రీజెన్సీ ప్రీమియర్ లీగ్ 5.0'ను నాగోల్ దగ్గర బండ్లగూడలో ఉన్న బీఎస్‌ఆర్ గ్రౌండ్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. మూడు రోజులు జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఐఐహెచ్ఎంసీఏ జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టుకు రూ. 25,000 నగదు బహుమతి, ట్రోఫీ ప్రదానం చేశారు. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గుర్తింపుతో జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతి ఆటగాడి క్రీడాస్ఫూర్తిని గుర్తిస్తూ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. రన్నరప్ జట్టుగా నిలిచిన వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కు ట్రోఫీ ప్రదానం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వై భాస్కర్ (ఐఐహెచ్ఎమ్ జట్టు), మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఎస్ విజయ్ (టీమ్ వెస్టిన్) నిలిచారు. ఈ బహుమతులతో పాటు విజేతలకు, రన్నరప్‌లకు నోవోటెల్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్, నోవోటెల్ హెచ్ఐసీసీ, మెర్క్యూర్ కేపీసీపీ హోటల్స్ తరపున ప్రత్యేక మీల్ ఓచర్లు అందజేశారు.

ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ పీ రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి రీజెన్సీ ప్రీమియర్ లీగ్ ద్వారా అందరిని ఒక వేదికపైకి తీసుకు వస్తున్నామన్నారు. క్రికెట్ భారతదేశపు ఆత్మగా అభివర్ణించారు. ఇది ఒక సాంస్కృతిక మతంగా చెప్పవచ్చన్నారు. ఈ ఆట హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించే వేదికగా నిలిచిందన్నారు. ఈ ఆర్‌పీఎల్ వరసగా ఇది ఐదోసారి. నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న జంట నగరాలలో ఉన్న తొమ్మిది హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలు ఒకే వేదికపై తలపడ్డాయి. మూడు రోజులు జరిగిన ఈ టోర్నమెంట్‌లో రీజెన్సీ టీమ్‌తో కలిపి 380 మంది విద్యార్థులు, తొమ్మిది హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీల నుంచి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీజెన్సీ పూర్వ విద్యార్థి, యూనీ ప్లానెట్ సీఈఓ లక్ష్మీకాంత్, రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, ప్లేస్‌మెంట్స్ కేవీ ఉమాబాల తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయల్ ఛాంబర్ లెడ్‌లెస్ పేస్‌మేకర్ అయిన అవీర్ డిఆర్‌ను ప్రారంభించిన అబాట్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే మొట్టమొదటి అవీర్ డ్యూయల్ చాంబర్ (డిఆర్) లెడ్‌లెస్ పేస్‌మేకర్ వ్యవస్థను ప్రారంభించినట్లు ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ సంస్థ అబాట్ ప్రకటించింది. ఈ చిన్న అధునాతన పరికరం సాంప్రదాయిక పేస్‌మేకర్లలో ఉపయోగించే వైర్లు (లెడ్స్) లేదా సర్జికల్ పాకెట్స్ లేకుండానే గుండె సరిగ్గా కొట్టుకోవడానికి సహాయపడుతుంది. ఇప్పటి వరకు లెడ్‌లెస్ పేస్‌మేకర్లు గుండెలోని ఒక గదికి మాత్రమే మద్దతు ఇవ్వగలవు, ఎందుకంటే రెండు వేర్వేరు పరికరాలు సింక్‌లో కలిసి పనిచేయడం ఒక పెద్ద సవాలు. అబాట్ తన విజయవంతమైన ఇంప్లాంట్-టు-ఇంప్లాంట్ (%అ2అ%) సాంకేతికతతో దానిని మార్చివేసింది. ఈ ఆవిష్కరణ రెండు చిన్న లెడ్‌లెస్ పేస్‌మేకర్‌లను ఒకటి ఎగువ గదిలో (కుడి కర్ణిక), మరొకటి దిగువ గదిలో (కుడి జఠరిక) ఉంచి ఒకే సమయంలో ఒకదానితో ఒకటి సంభాషించడానికి అనుమతిస్తుంది.

దేశంలో పేస్‌మేకర్ అమర్చబడిన ప్రతి ముగ్గురిలో ఒకరికి గుండె యొక్క రెండు గదులను వేగవంతం చేయడానికి డ్యూయల్ ఆప్షన్ అవసరమని పరిశోధనలు చెబుతున్నాయి. "లెడ్‌లెస్ పేసింగ్ టెక్నాలజీ అభివృద్ధి చెందినందున, లెడ్‌లెస్ పేసింగ్ ప్రయోజనాలను చాలా మందికి విస్తరించడానికి మరియు రోగులకు అదనపు చికిత్సా ఎంపికలను అందించడానికి మేము మా అవీర్ వీఆర్ సింగిల్-ఛాంబర్ ప్లాట్‌ఫామ్ నిర్మించాము" అని భారత్, ఆగ్నేయాసియా, హాంకాంగ్, తైవాన్ %డ% కొరియాలో అబాట్ యొక్క కార్డియాక్ రిథమ్ మేనేజ్‌మెంట్ బిజినెస్ జనరల్ మేనేజర్ అజయ్ సింగ్ చౌహాన్ అన్నారు. శక్తిమంతమైన సాంకేతికతతో నిండిన ఈ చిన్న పరికరం అసాధారణ గుండె లయలను మరింత ఖచ్చితంగా మరియు సమర్థవంతంగా చికిత్స చేయడానికి రూపొందించబడింది.

## ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 18లక్షల విలువైన బాణా సంచాను పట్టుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్–ఈస్ట్‌జోన్ టీమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅక్రమంగా బాణా సంచాను నిల్వ ఉంచిన గోడౌన్‌పై ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, ఆఫ్జల్‌గంజ్ పోలీసులు దాడులు నిర్వహించి,సుమారు రూ. 18లక్షల విలువైన బాణాసంచాను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. అబిడ్స్ బొగ్గులకుంట ప్రాంతానికి చెందిన శ్యామ్‌కుమార్ సుగంధి (55) ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధి ఉస్మాన్‌గంజ్ రోడ్డులో మోహన్‌లాల్ ఫైర్ వర్క్స్ ప్రక్కనగల గోడౌన్‌లో అక్రమంగా బాణా సంచాను నిల్వ ఉంచినట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం అందడంతో, తమ పోలీసులు,ఈస్ట్‌జోన్ పోలీసు బృందంకల్సి శుక్రవారం దాడులు నిర్వహించి,ఓ నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి రూ. 18లక్షల విలువైన పలు రకాల బాణా సంచాలను స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం నిందితుడిని ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యు. చంద్రశేఖర్, ఎస్.ఐ.లు ఎం. అనంతచారి,ఎస్. కరుణాకర్‌రెడ్డి, పి. నాగరాజుతోపాటు ఆఫ్జల్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు.



అదివాసి ఏకలవ్య ఎరుకల సంఘం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎం. సబ్బన్న, సికింద్రాబాద్ డీసీసీ ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ టిన్నారి మహేష్, నాయకులు అశోక్, మోహన్, గౌడప్ప, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# స్ఫూర్తి నింపిన నాటకం...!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే నిమ్న వర్గాల ప్రతినిధి అని భారత రాజ్యాంగ రచయిత అని మాత్రమే అని దేశం లో ప్రాచూర్యం లో ఉంది ఆయన విగ్రహాలు వాడ వాడలా ఉంటానికి కారణం కూడా ఇదే. కానీ అంబేద్కర్ ఒక్క దళిత వర్గ ప్రజల ప్రతినిధి కాదు ఆయన ఆలోచనలు అంతర్యం ఆవిష్కరించిన నాటకం సంఘం శరణం గచ్చామి. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వ్యాహనలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం శరణం గచ్చామి పేరిట నాటకం ప్రదర్శించారు దేవేంద్ర రచింగా జగ్గరాజు దర్శకత్వం ప్రదర్శించారు అంబేద్కర్ చిన్న నాడు ఎదుర్కొన్న వివక్షత మహారాజు సహకారం తో లండన్ అమెరికా లో ఉన్నత విద్య చదివినా తప్పనీ అంటరాని తనం మహమ్మారి ల తో ఉద్యమించిన నేపధ్యం ఆసక్తి గా ప్రతి దృశ్యం లో ఆవిష్కరించారు స్వాతంత్ర పోరాటం లో సందర్భం లో హిందువులను కులాల వారీ గా విడగొట్ట రాదు అని గాంధీ జీ ఆశయం ఇతే అంబేద్కర్ వివక్షత అనుభవిస్తున్న వారికి ప్రత్యేక హక్కులు ఇవ్వాలని కోరటం వారిరురు మధ్య విభేదాలు. స్వాతంత్ర వచ్చిన తరువాత అంబేద్కర్ ప్రస్తుత దేశ పరిస్థితులు వివరిస్తూ మహిళలకి హక్కులు కల్పించాలని మైనారిటీ వర్గాల ప్రజలు ప్రస్తుత పాలనలో అనుభవిస్తున్న బాధలు ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం కార్మికుల కర్షకులు కష్టాలు ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ లేని పరిస్తితి బి సి లకు రిజర్వేషన్స్ ఇట్టి పలు అంశాలు పై తన అవేదన వ్యక్తం చేస్తూ విగ్రహాలు కాదు తన ఆశయాలు అమలు చేయాలని ప్రసంగం తో నాటకం ముగుస్తుంది జగ్గ రాజు అంబేద్కర్ గా నటన ఆహార్యం ఆకట్టుకుంది ఇతర పాత్రలో నటీ నటులు నాటకాన్ని రక్తి కట్టించారు నాటకం ఆసాంతం చూసిన విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి అర్జున రావు మాట్లాడుతూ కె కె రాజా మంచి నాటకాన్ని ప్రజల మధ్యకు తీసుకు వెళుతున్నారు అని అభిందించారు ప్రజల్లో చైతన్యం లేనంత కాలం న్యాయమూర్తి పై కి బూటు విసరటం ఐ పి ఎస్ అధికారి కుల వివక్షత తో ఆత్మ హత్య చేసుకోవటం వంటి సంఘటనలు జరుగుతాయి అని అవేదన వ్యక్తం చేశారు మరొక సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి జె డి శీలం మాట్లాడుతూ వెనుక బడిన యువత చదువు కొన్నా బానిస మనస్తత్వం తో ఉంటున్నారు అని అంబేద్కర్ కు జై కొట్టటం కాకుండా ఆయన త్యాగాలు ఆదర్శం గా తీసుకోవాల్సింది అని చెప్పారు కె కె రాజా పర్యవేక్షణ లో జరిగిన కార్యక్రమ లో విశ్రాంత ఉన్నత అధికారులు మహీంద్ర ,అర్ సుబ్బారావు పి ఎస్ ఎన్ మూర్తి వాణిజ్య పన్నుల శాఖ ఉన్నత అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE,**
**CITY CIVIL COURTS AT HYDERABAD**
O.S. No. 3676 of 2025
Between:
1. Chatlapally Saraswathi @ Chetlapally Bhulaxmi, W/o. Late. Venkateshwar, Aged about 51 years, Occupation: Housewife, 2. Chatlapally Mohan @ C V Mohan, S/o. Late. Venkateshwar, Aged about 31 years, Occupation: Pvt. Employee, 3. Chatlapally Bharath @ C V Bharath, S/o. Late. Venkateshwar, Aged about 30 years, Occupation: Pvt. Employee, 4. C V Vishal @ Chatlapally Vishal, S/o. Late. Venkateshwar, Aged about 28 years, Occupation: Pvt. Employee, All are R/o.H.No.8-2-432, Road No.4, Gandhipura Bhasti, Banjara Hills, Hyderabad-500034 Plaintiff No.1 to 4
AND
1. The Tahsildar, Shaikpet Revenue Mandal, Hyderabad District
2. All Concerned .....Defendants
To.
All CONCERNED (D2)
Please take notice that the above suit has been filed seeking a declaration to recognize Plaintiffs No. 1 to 4 as the legal heirs of Late Venkateshwar, S/o. Late Ushaiah, who passed away on 09.03.2025. The matter is posted for appearance on 30.10.2025 at 10:30 AM before the Hon'ble Court. Any person having any right, objection, or claim in respect of the said declaration may appear before the Hon'ble Court on the said date and time. Failing such appearance, the matter will be heard and decided on merits in your absence.
//BY ORDER OF THE COURT//
**P.RAJENDAR, B. POOJITHA**
ADVOCATES,
O/o. Flat No.201, H.No.2-2-24/A/B1/22, PV Anasuya Devi Plaza, DD Colony, Bagh Amberpet, Hyderabad- 00013.Cell:9848666696.

**BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM ADDL CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD.**
M. V.O.P.NO. 270 OF2023
Pardi.Aruna & others
...petitioners
AND
Mohammed Abdul & TSRTC
...Respondents
NOTICE
To
Mr.M0hammed Abdul Aziz SIO Jahangeer Aged 59 years. occ: Driver of T.s.R.T.c Bus. R/0.Tu'asi Nager Medchal (Mandal). Medchal. Malkaigiri (Dist) Telangana-501401
Please take notice that the above named petitioners have fifed a case for compensation under M V. Act. and the same was posted on 27.102025. at 10.30.A.M. for your appearance and counter if any If you fail to appear on that the day either In person or through an Advocate. otherwise the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
**S. SANDHYA.**
**K.ADINARAYANA,**
ADVOCATES.
R/O AS RAO NAGAR, Secunderabad.
Cell: 98852528003

# అక్రమ పద్ధతిలో తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయాలి : కాలనీ వాసులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బహుళ అంతస్థుల నిర్మాణం కొరకు వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు అనుమతులు తీసుకోవడం జరిగిందని, వారి వ్యాపార లబ్ది కోసం స్వప్రయోజనాల కోసం అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించి అక్రమ పద్ధతిలో తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయాలని శనివారం ఆదిత్య నగర్ కాలనీ వాసులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య నగర్ చుట్టుపక్కల కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి నివాసిస్తున్నామని, అప్పట్లో ప్రోవిడెంట్ ఫండ్ నుండి, రుణాలు తీసుకొని ఇండ్లను నిర్మించుకున్నామని అందరికి 60 ఫీట్ల రోడ్డు అని చూపించి అనుమతులు ఇచ్చారు. కానీ వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు మాత్రం వారికి 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ అని చూపించి జి౦37 ఫ్లోర్ల బహుళ అంతస్థుల నిర్మాణం కొరకు అనుమతులు ఇచ్చారని, ఇట్టి దొడ్డిదారిన తెచ్చుకున్న పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు వరకు మాత్రమే భవన నిర్మాణములకు అనుమతులు ఇవ్వాలని, ఒక బిల్డర్ కోసం అనేక మంది పొట్ట కొట్టడం భావ్యం కాదని అన్నారు. వారి పర్మిషన్ రద్దు చేసేంత వరకు పోరాడుతామని కాలనీ వాసులు ముక్తకంఠంతో తెలియచేసారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రగతి నగర్ రోడ్డు నుండి నాగార్జున హోమ్స్ చౌరస్తా నిజాంపేట్ రోడ్డు వరకు గల 60 ఫీట్ల రోడ్డులో భవనాల నిర్మాణంలకు అనుమతులు మాత్రం ఉన్నాయని , దొడ్డి దారిన అనుమతులు తెచ్చుకొని బహుళ అంతస్థులు నిర్మిస్తున్న ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఆదిత్య నగర్, నాగార్జున హోమ్స్, చుట్టుపక్కల కాలనీల వాసుల వినతి మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కి ప్రజావాణిలో పిర్యాదు చేయడం జరిగినదన్నారు.

# 14న రాష్ట్ర బంద్‌ను విజయంతం చేయాలి

### రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతునిచ్చిన బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లను హై కోర్టులో స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తేదీన రాజ్యసభ సభ్యుడు, బిసి నేత ఆర్. కృష్ణయ్య ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు బిసి జన చైతన్య వేదిక సంపూర్ణ మద్దతు ఇస్తుందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి సంఘాల నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు, బిసి ప్రజలందరూ బందర్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాగంటి గోపీనాథ్ మనమధ్యే ఉన్నాడు – మాగంటి సునిత

### కేసీఆర్ లాంటి ప్రజా నాయకునికి అండగా ఉందాం – రాగిడి లక్ష్మా రెడ్డి

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. దురదృష్టవ శాత్తు ఆయన మననుంచి దూరమైనా మాగంటి గోపీనాథ్ నేడు మనమధ్యే ఉన్నాడని ఆయన సతీమణి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా కనీళ్ళు పెట్టారు. డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ కలనీలో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ నేతల సమావేశంలో సునిత మట్లాడుతూ మాగంటి గోపీనాథ్ ఆశయసాధనలో భాగస్వాములు కావాలని అందుకు మీ నాయకురాలుగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించిన కేసీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి మీ ముందుకు పంపారు. ఆశీర్వదించండి అంటు కాలనీ వాసులను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పరిశీలకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేక చేతులు ఎత్తేస్తుంది. ఈ సమయంలో తెలంగాణ ప్రజలకు కావాల్సింది కేసీఆర్ లాంటి నాయకుడు ఆ దిశగా అడుగులు పడాలంటే జూబ్లీహిల్స్‌లో కారు పార్టీ గెలుపు అనివార్యం అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కాలనీ మాజీ అధ్యక్ష్యులు కృష్ణ శర్మ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటు రాజీవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ ఎంతో కృషి చేశారు. ఆయన హఠత్మరణం చెందిన కారణంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రానున్న ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి మాగంటి సునితా



గోపీనాథ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మనముందుకు వచ్చారు. కాలనీ వాసులు తప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటు కారు గుర్తుపై ఓటు వేసి సునితను గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ కార్పొరేటర్ సిరిషా బాబు రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కంజర్ల పల్లవి యాదవ్, డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు ప్రభాకర్ గౌడ్, అజీం, శ్రీకాంత్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డల్లాస్ కాల్పుల్లో మృతి చెందిన చంద్రశేఖర్ మృతదేహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమెరికా డల్లాస్ నందు చదువు నిమిత్తం రెండు సంవత్సరాల క్రితం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పోలే చంద్రశేఖర్ గుర్తు తెలియని దండగులు జరిపిన కాల్పుల్లో మృతి చె ందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత 4వ తేదీన మాజీ మంత్రి హరీష్‌రావు, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ విషయంపై అక్కడి తెలుగు సంఘం ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేస్తు అవసరమైన సహాయ చర్యలను చేపట్టారు. పోస్ట్ మార్టం ప్రక్రియ పూర్తి చేయించడంలో, మృతదేహం భారత్‌కు రప్పించడంలో కీలక పాత్ర పోషించారు. స్వదేశానికి వచ్చిన చంద్రశేఖర్ మృతదేహాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి టీచర్స్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## పోలే చంద్రశేఖర్ మృతదేహానికి బిజెపి నాయకుల నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమెరికా డల్లాస్‌లో దుండగుల కాల్పుల్లో మృతి చెందిన పోలే చంద్రశేఖర్ మృతదేహం శుక్రవారం రాత్రి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీలోని వారి నివాసానికి చేరుకుంది. శనివారం ఉదయం మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు చంద్రశేఖర్ మృతదేహానికి నివాల్లు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అగ్ర దేశం అని చెప్పబడే అమెరికాలో ఇతర దేశాల నుండి చదువుకోవడానికి, ఉద్యోగం చేసుకోవడానికి, వ్యాపారం కోసం వెళ్లిన వారిని అకారణంగా, అన్యాయంగా చంపే నీచ సంప్రదాయం కొనసాగుతుందని, చంద్రశేఖర్ ఎమ్‌డిఎస్ కోసం అమెరికా వెళ్తే అక్కడ అకారణంగా కాల్చి చాంపారని, ఇది అత్యంత బాదాకరం అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్, శ్రీధర్‌రావు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ మార్ట్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్‌నగర్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీ ఫేజ్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఆర్గానిక్ మార్ట్ నాన్ వెజ్ మార్కెట్ ని శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి ధన్రాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు–జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో తెలిపారు. ఉప ఏన్నిక సందర్భంగా ఏన్నికల నోటిఫికేషన్ ఈనెల13వ తేదిను విడుదల కానున్నదని,నవంబర్ నెల 11వ తేదిన పోలింగ్ నిర్వహిం చబడు తుందని,నవంబర్,14వ తేదిన ఏన్నికల ఫలితాలు వెడువడుతాయన్నారు. ఏన్నికల ఫలితాల ప్రకటన తర్వాతనే జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగుతుందని,జిల్లా ప్రజలంద రు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ జారీచేసిన ప్రకటనలో తెలిపారు.

## పోలే చంద్రశేఖర్ పార్థివ దేహానికి మంత్రుల నివాళులు

### కుటుంబానికి ప్రభుత్వం తరపున 5లక్షల ఎక్స్‌గ్రేసియా ఇస్తున్నట్లు వెల్లడి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమెరికాలో దుండగుడి కాల్పుల్లో మరణించిన విధ్యార్థి పోలే చంద్రశేఖర్ పార్దీవ దేహం శనివారం తెల్లవారుఝామున బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీలోని వారి నివాసానికి చేరుకుంది. ఉదయం రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ మంత్ర వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలు చంద్రశేఖర్ పార్దీవ దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్‌గ్రేసియా ఇస్తున్నట్లు ఈ సందర్బంగా వారు ప్రకటించారు.



# అంబేద్కర్ నగర్ బస్తీ అభివృద్ధికి శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ అండ



## అంబేద్కర్ నగర్ అభివృద్ధి కృషి చేస్తా : శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం మూసాపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో పర్యటించారు. బస్తీ వాసుల ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటించిన ఆయన, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి బస్తీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించి, పెయింటింగ్ వేయించాలని, అలాగే బస్తీ యువత కోసం జిమ్ సామాగ్రిని ఏర్పాటు చేయించాలని అక్కడికక్కడే తన సిబ్బందిని పురమాయించారు.

ఈ అభివృద్ధి పనులన్నింటినీ తన తాతగారి పేరిట స్థాపించిన శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన బస్తీ ప్రజలకు భరోసా ఇచ్చారు.సతీష్ రెడ్డి ఈ నిర్ణయంతో అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకల్, మూసాపేట్ సీనియర్ నాయకుడు మహమ్మద్ చున్ను పాషా, లాయర్ రఘుపతి రెడ్డి, అశోక్ ముదిరాజ్, కిట్టు, జెర్రిపాటి రాజు, అల్లాపూర్ మొయిజ్, గుడ్ సెట్ రోడ్ సతీష్, నర్సింగ్ రావు , నిఖిల్, శివ,పెరుమాండ్ల టీంకు, సాయి, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. గౌతమ్ రావు

## శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఎన్. గౌతమ్ రావు నియమితులలైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ దత్తు, జయంత్, తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ పెందూర్ రమేష్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ ఒక వ్యక్తి సికింద్రాబాద్‌లో ఆటో ఎక్కి మలక్‌పేట లో ఆటోలో లాప్‌టాప్ మరియు బ్యాగు మరిచిపోయి దిగిపోయారు. అది గమనించిన ఆటో డ్రైవర్ ఆ లాప్ టాప్ ను తీసుకువచ్చి చిలకలగూడా పోలీస్ స్టేషన్ లో అందించాడు. ఆటోడ్రైవర్ మంచితనం చూసి డ్యూటీలో ఉన్న చిలకలగూడా పోలీస్ సిబ్బంది అతనికి వెంటనే సన్మానం చేశారు. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్, జందార్, ఏఎస్ఐ మేడం చిలకలగూడా ఇన్స్‌పెక్టర్ అనుదీప్ ఆటో డ్రైవర్‌ను అభినందించారు.

# అక్టోబర్ 22 నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలు

## గోడపత్రికను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వేంకట సత్య నారాయణ స్వామి దేవస్థానం లో కార్తీక మాసము సందర్భంగా అక్టోబర్ 22 నుండి నవంబర్ 20వరకు సామూహిక స్వామి వారి వ్రతములు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 7గం. 10గం వరకు గర్భఆలయము దగ్గర మరియు ,ఉదయం 8గం. హాలులో అలాగే కార్తీక పౌర్ణమి రోజున ఉదయం 6గం. నుంచి బ్యాచ్ లు కలవు కావున ప్రతి ఒక్కరు స్వామి వారి వ్రతములు చేసుకునే అవకాశము ముందుగా భక్తులకు కల్పిస్తున్నారు.పౌర్ణమి రోజున మరియు ఏకాదశి రోజున వ్రతము చేసుకునే వారికీ అన్నప్రసాదము ఏర్పాటు చేస్తున్నాము. అన్నదనము చేయించాలనుకునే వారు పూర్తి వివరాలకు దేవాలయ కార్యాలయం లో సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక మాస కరపత్రికను దేవాలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి అవిష్కరించారు. కార్యక్రమం లో కోశాధికారి వక్కలంక శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి భాషపాక సంతోష్, సలహాదారులు పూర నరసింహగుప్త, మాజీ చైర్మన్ వసంత్ మనోహర్, కుమారస్వామి లు పాలుగోన్నారు.

# ఏఐసీసీ అబ్జెర్వర్‌ల కార్యక్రమానికి కో ఆర్డినేటర్‌గా నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఏఐసీసీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం సంఘటన్ శ్రీజన్ అభియాన్‌లో భాగంగా డిసిసి అధ్యక్షులను నియమించడానికి వస్తున్న ఏఐసీసీ అబ్జర్వర్ ల కార్యక్రమానికి పర్యవేక్షించడానికి నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్‌ను జనగామ, మహబూబాబాద్ జిల్లాకు పిసిసి కోఆర్డినేటర్‌గా నియమించిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్ టటిపిసిసి కో ఆర్డినేటర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థరైటిస్ అంటే కదలిక ముగిసినట్టే కాదు, సమయానికి వైద్య సహాయం మీ కలలను సాధించడానికి దారి చూపుతుంది



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కీళ్ల నొప్పి, వాపు, దృఢత్వం, వైకల్యం వంటి సమస్యలకు కారణమయ్యే వ్యాధుల సమూహాన్ని ఆర్థరైటిస్ అంటారు. ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న ప్రపంచ ఆర్థరైటిస్‌దినోత్సవం జరుపుకుంటారు. ఈ సంవత్సరం (2025) ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం థీమ్ "మీ కలలను సాధించండి." ప్రారంభ దశలోనే రోగాన్ని గుర్తించి, సకాలంలో చికిత్స తీసుకుంటే ఆర్థరైటిస్ ఉన్నవారు కూడా చురుకైన, సంతోషమైన జీవితం గడపగలరని ఈ సందేశం చెబుతోంది. ఆర్థరైటిస్ అనేది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్లలో వాపు వచ్చే పరిస్థితి. దీని వల్ల కీళ్ళలో నొప్పి, వాపు, గట్టిగా ఉండటం కదలికల పరిమితి కలుగుతుంది. ఆర్థరైటిస్ అని పిలవబడే వ్యాధులు 200 కంటే ఎక్కువ రకాలున్నాయి, ఇవి పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. అందులో సాధారణంగా ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్ ముఖ్యమైనవి ."ఆర్థరైటిస్‌ను సమర్థవంతంగా నియంత్రించాలంటే ముందే రోగ నిర్ధారణ చేసి, సకాలంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. చికిత్స ఆలస్యమైతే, కీళ్ళు తిరిగి కోలుకోలేని హాని చెంది, భవిష్యత్తులో శారీరక సమస్యలు రావచ్చును. అనేక మంది రోగులు కీళ్ల వాపు, నొప్పి, దృఢత్వం వంటి మొదటి సంకేతాలను చూసి పట్టించుకోరు, వీటిని వయస్సుతో వచ్చే సాధారణ సమస్యలుగా భావిస్తారు. ఇలాంటి ఆలస్యం తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది, కొన్నిసార్లు తరువాత శస్త్రచికిత్స చేయించుకోవాల్సి కూడా వస్తుందని హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అజయ్ కుమార్ పరుచూరి చెప్పారు.

# కరాటే ఈవెంట్‌లో పాల్గొన్న 'సుమన్!'...



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :కరాటే సెమినార్ సోకె అనంతన్ మలేషియా ఆధ్వర్యంలో ఊటీలో జరిగింది. , సినీనటుడు మాస్టర్ డాక్టర్ సుమన్ తల్వార్ , మలేషియా అనంతన్‌తో కలసి పలు కరాటే స్టెప్స్‌ను ప్రదర్శించడం విశేషం!రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు మాస్టర్ లక్ష్మి ఈవెంట్ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ జాప్యంపై ఆగ్రహం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి నిధులు రూ:26 లక్షలతోలి ప్రారంభించిన జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ కమ్యూనిటీ హాల్ లో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ తో కార్పొరేటర్ మాట్లాడుతూ పనులు నత్తనడక జరుగుతున్నట్లు తమకు ఫిర్యాదు అందిందని,కావున పనుల్లో ఎలాంటి జాప్యం కలగకుండ త్వరగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కార్పొరేటర్ తో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ ఇంజనీరింగ్ వార్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి నాయకులు రత్న సాయిచంద్, శ్రీకాంత్,ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్, ప్రశాంత్ మరియు జవహర్ నగర్ వ్యాయామశాల ఆటస్థలం మరియు కళ్యాణ మండపం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నర్మెట్ట మల్లేష్, గుండు జగదీష్, జి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ భాను సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సమస్య ఏదైనా వెంటనే పరిష్కరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా పాలన లక్ష్యమని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా నుండి హస్తినాపురం జెడ్పి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా చొరవ చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.జెడ్పి రోడ్డు నుండి బస్సు సౌకర్యం లేక అనేక కాలనీల వాసులు విద్యార్థులు ఉద్యోగులు వివిధ పనులపై వెళ్లేవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు సమస్య పరిష్కారం అయినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం ఉద్యోగం సాధించిన లైబ్రరీ విద్యార్థులు





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : షేక్ రఫియా(సూర్యాపేట జిల్లా) జూనియర్ అసిస్టెంట్‌గా జిల్లా కోర్టులో ఉద్యోగం సాధిం చింది.సహన (నిర్మల్), మమత -సిటీ సెంట్రల్ లైబ్రరీలో గత 2సం వత్స రాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం దీక్షగా చదు వుకుం టున్నారు. ఇటీవల నిర్వ హించిన కోర్టు సంబంధించిన పరీక్షల్లో విజేతలుగా నిలిచి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించారు. లైబ్రరీ ఉద్యోగులు ఈ విజేతలను అభినందించారు.

## హెచ్ఎండిఏలో ఆర్టిఐ మీద అవగాహన సదస్సు

**ఆర్టిఐ వారోత్సవాలు హెచ్ఎండిఏలో అక్టోబర్ 5 నుండి 12 తారీకు వరకు**






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ ) వారోత్సవాన్ని అక్టోబర్ 5 నుండి 12, 2025 వరకు జరుపుకుంటున్న సందర్భంలో, హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ ) అధికారులు మరియు సిబ్బందికి అవగాహన కార్యక్రమం శనివారం రోజు హెచ్ఎండిఏ కార్యాలయం, అమీర్‌పేట్‌లోని 7వ అంతస్తు సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఆర్.టి.ఐ చట్టం, 2005 యొక్క ముఖ్యమైన నిబంధనలపై పాల్గొనువారిలో అవగాహన కల్పించడం మరియు ప్రజా సేవల్లో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాల అమలులో వారి పాత్రలు మరియు బాధ్యతలను ప్రాముఖ్యతగా చర్చించడం. శ్రీ నిహాంత్ , డిప్యూటీ తహసీల్దార్, ఆర్.టి.ఐ చట్టం, 2005 పై లోతైన మరియు ఆసక్తికరమైన ప్రసంగం చేశారు. అనంతరం ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది. హెచ్ఎండిఏ సీనియర్ అధికారులు మరియు సిబ్బంది సక్రియంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహారాష్ట్ర సీఎల్పీ ఉప నేతను కలిసిన పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ జిల్లా అధ్యక్షుని నియామక ప్రక్రియ కోసం ఏఐసీసీ పరిశీలకులుగా మహారాష్ట్ర రాష్ట్ర సీఎల్పీ ఉప నాయకుడు ఎమ్మెల్యే అమిన్ పటేల్ హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా గాంధీ భవన్ లో ఆయన్ని బహదూర్ పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై తమ అభిప్రాయాలను ఆయన వ్యక్తంచేశారు. అమిన్ పటేల్ ను కలిసిన వారిలో పులిపాటి రాజేశ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్య లాల్, సయెద్ షా ముజాహిద్, సయెద్ ఇక్బాల్, ఎండీ.జబ్బార్, అలీ షాన్, ఫయాజ్, భాను చాంద్ యాదవ్, నసీర్ ఫారూఖ్, జాకేర్ హుస్సేన్, ఇర్ఫాన్, హమీద్ ఉద్దీన్, ఇబ్రహీం, అహ్మద్, ఉన్నారు.

## అమరుడు రచయిత కొంపెల్లి వెంకట్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్.: రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటుగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన సంతాప సభ సుందరయ్య విజ్ఞాన భవన్ దొడ్డికొమరయ్య హాల్లో వెంకట్ గౌడ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. జైగౌడ్ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అంబాల నారాయణ గౌడ్ అతిథిగా హాజరై వెంకట్ గౌడ్ చిత్రపటానికి పూలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకట్ గౌడ్ మరణం లేని వ్యక్తిగా అభివర్ణించారు. మన మధ్య లేకున్నా ఆయన రచనలు, ఆలోచనలు , భావజాలం మన మస్తిష్కాలలో మెదులుతూనే ఉంటాయని తెలిపారు. కొంపెల్లి వెంకట్ గౌడ్ కేవలం గౌడ సామాజిక వర్గానికి పరిమితం కాదని మాట్లాడారు. ఆయన ఎక్కువగా దళిత బహుజనులు సమస్యలను ఎలా ఎదొర్కోవాలో తన రచనల ద్వారా సమాజానికి తెలియపరిచారని వారు అన్నారు. ఆయన ఆశయాలను సాధించడానికి కొంపెల్లి వెంకట్ విజ్ఞాన నిధిని ఏర్పాటు చేసి దానిలో ఆయన రచించిన రచనలను నిక్షిప్తంగా చేయాలని సూచించారు. అంతేకాదు వెంకట్ రాసిన పాపన్న చరిత్రను విరివిగా ప్రజల్లోకి తీసుకురాలని కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలగౌని బాలరాజు గౌడ్ విశారధన్ మహరాజ్ మాదు సత్యంగౌడ్, వట్టికూటి రామానావుగౌడ్, అంబాల నారాయణ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ చిత్తరంజన్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్, యస్ దుర్గయ్య గౌడ్ నగేష్ గౌడ్ వేములయ్య గౌడ్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్ బెల్లంకొండ వీరబాబు, డాక్టర్ అంబటి సురేంద్రరాజు, మద్ది శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పవిత్ర హక్కు: కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు ఒక పవిత్ర హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఓటు చోరీని అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, బాలాజీ లేఔట్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచారం సమావేశంలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు అనేది బలమైన ఆయుధమని అన్నారు. రానున్న రోజుల్లో ఓటు చోరి కాకుండా ప్రతి ఒక్కరు వారికి సంబంధించిన బస్తిలలో ఓటర్ జాబితా, ఛాయాచిత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చిరెడ్డి, వాసు, శ్రీనివాస్ రెడ్డి, అంజి, ప్రసాద్, నరేష్ గౌడ్, ఉషారాణి, సుజాత, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాజులరామారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంజలీ నింబాల్కర్‌ని కలిసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణం డీసీసీ భవన్ లో జాతీయ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిశారు. డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీ సుధీర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ లు, మైనంపల్లి హనుమంత్ రావు, బండి రమేష్, తోటకూర వజ్రేశ్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కోలన్ హనుమంత్ రెడ్డి, శ్రీరంగం, భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్, విజయ రెడ్డిలతో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు చార్జీలు పెంచడం సరికాదు..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ,:అంతులేకుండా ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి సామాన్యులను దోచుకుంటున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

పొన్నం ప్రభాకర్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నేతలు జిల్లోజు హేమ సుదర్శన్, రమ్య గౌడ్, జి. సునీత లు డిమాండ్ చేసారు. పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్, బస్సు భవన్ వద్ద ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లోజు హేమ సుదర్శన్ మాట్లాడుతూ ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఏనాడూ బస్సు చార్జీలు పెంచలేదని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుష ప్రయాణికుల దగ్గర రెట్టింపు బస్సు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హేమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు ఎండి. ఫైసల్. అజీమ్ బేగ్, ఎహసాన్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ.వి. ముని శేఖర్ కు బస్సు చార్జీలను తగ్గించాలని వినత పత్రం వారు అందజేశారు.

## ఫైర్ క్రాకర్స్ దుకాణాదారులు తాత్కలిక లైసెన్స్‌దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు దీపావళి పండుగను పురస్కరించుకుని శుక్రవారం సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పావల్లీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జోన్ పరిధిలో తాత్కలికంగా క్రాకర్స్ లైసెన్స్ పొందిన దుకాణాదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. శిల్పావల్లీ వారినుద్దేశించి మాట్లాడుతూ క్రాకర్స్ దుకాణాదారులు తమ దుకాణాలవద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండ పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. క్రాకర్స్ లైసెన్స్‌దారులు తప్పనిసరిగ్గా తమ దుకాణాలవద్ద భద్రత ప్రమాణాలను పాటించాలని, అగ్ని ప్రమాదాలు,విద్యుత్ వంటి ప్రమాదాలు సంభవించకుండా పూర్తి జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. తాత్కలిక లైసెన్స్‌కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పని సరిగ్గా ఈనెల 15వ తేదిలోగా డివిజన్ ఫైర్ ఆఫీసర్‌నుంచి ఎన్.ఓ.సి. డిక్లరేషన్ తీసుకోవాలని,బల్దియానుంచి,క్రాకర్ దుకాణం కొనసాగించే స్థలం ప్రైవేట్ వారిది అయితే, స్థల యాజమానినుంచి ఎన్.ఓ.సి. తీసుకోవాలని, గతంలో తీసుకున్న లైసెన్స్ పత్రాలన్ని జతపర్చి సమర్పించాలని, ఏమాత్రం ఇందులో ఏలాంటి పత్రాలు లేకపోతే,వారి దరఖాస్తులను తిరస్కరిస్తామన్నారు. మూడు మీటర్ల దూరంలో తాత్కలిక రెండు మార్గాల్లో షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని,ఒక్కో క్లస్టర్‌లో కేవలం 50 మేరకే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని, ఈ దుకాణాలు జనవాసాలకు,వ్యాసార స్థలాలకు దూరంగా, నిర్మానుష్యమైన స్థలాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాలవద్ద తప్పని సరిగ్గా మంచినీరు,ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని,అగ్ని ప్రమాదం సంభవిస్తే,ఫైర్ సేఫ్టీ కిట్‌లనుకూడ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్రాకర్స్ దుకాణాదారులు తప్పని సరిగ్గా పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను తు.చ.తప్పకుండ పాటించాలని,ఏమాత్రం నిర్లక్ష్యం చేసి,క్రాకర్స్ దుకాణాలవద్ద ఏలాంటి ప్రమాదం సంభవించిన సంబంధిత క్రాకర్స్ దుకాణాదారులే పూర్తిగా నైతిక బాధ్యత వహించవల్సి వస్తుందని డి.సి.పి. కె. శిల్పవల్లీ హెచ్చరించారు.

## హవాలా డ్రగ్ నిందితుల నుంచి భారీగా రూ.3.084 కోట్ల నగదు స్వాధీనం

**25 మంది నిందితులను పట్టుకున్న ఈగల్స్ హంట్ ఏలైట్ యాక్షన్ గ్రూప్ ఫర**



డ్రగ్ లా ఏన్‌ఫోర్స్‌మెంట్ బృందం సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఈగల్స్ హంట్ ఏలైట్ యాక్షన్ గ్రూప్ ఫర డ్రగ్ లా ఏన్‌ఫోర్స్‌మెంట్ బృందం డ్రగ్ మనీల్యాండెర్స్‌లో పలువురు విదేశీ,దేశ డ్రగ్స్ హవాలా డ్రగ్స్ నిందితులను రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకుని,వారివద్దనుంచి ఏకంగా రూ.3.084 కోట్ల నగదును శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా దేశంలోని ముంబాయి,ఢిల్లీ,రాజస్తాన్,గోవాల్లో డ్రగ్స్ హవాలా మార్గంలో డ్రగ్స్‌ను సరఫరా చేసే ముఠాను ఈగల్ బృందం పట్టుకుంది.

## దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఎన్యూవల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లి



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్ప వల్లీ శుక్రవారం ప్రత్యేకంగా గాంధీనగర్ డివిజన్‌లోని దోమలగూడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, ఏన్యూవల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించి, అక్కడ నున్న ఏడాది పాటుకు సంబంధించిన రికార్డులను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి. సంబంధిత పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్,డి.ఐ.,ఎస్.ఐ.లుకల్సి ప్రత్యేకంగా పోలీసింగ్,ఆవేర్‌నెస్,ఉమెన్ సేఫ్టీ,సైబర్ క్రైమ్స్,యాంటీ డ్రగ్స్ అబూస్,ట్రాఫిక్ రూల్స్,సి.సి.టి.వి. కెమెరాలులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని,యూత్,కమ్యూనిటీ,స్పోర్ట్స్‌లో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా డి.సి.పి. శిల్పావల్లీ ప్రత్యేకంగా ఇటీవల ముగిసిన గణేష్ నిమజ్జనంను ఎంతో శ్రమించి,ప్రశాంతంగా నిమజ్జనం ముగిసేవిధంగా కృషి చేసినందుకు ప్రత్యేకంగా దోమలగూడ పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ అదనపు డి.సి.పి. బి. ఆనంద్, గాంధీనగర్ డివిజన్ ఏ.సి.పి. యాదగరి,ఇన్‌స్పెక్టర్ అంజద్‌అలీ, డి.ఐ. సుధాకర్,ఎస్.ఐ.లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేత కాకి నరసింహ ముదిరాజ్ మహాత్మ గాంధీ శాంతి అవార్డు 2025కు ఎంపిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరఖాన్ పెట్ నివాసి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉద్యమ నాయకుడు కాకి నరసింహ ముదిరాజ్ ను ఈ ఏడాది మాత్మ గాంధీ శాంతి అవార్డు 2025 కు ఎంపిక చేసినట్టు సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బత్తుల హేమంత్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ అక్టోబర్ మంగళవారం అబిడ్స్ బొగ్గులు కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తారన్నారు.

కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక పోరాటాలలో, ర్యాలీలలో గ్రామీణ ప్రాంతాల లోని యువకులకు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని కొరకై ఎన్నో ఉద్యమాలలో పాల్గొని చైతన్యవంతం చేశారు. టిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల ఉపాధ్యక్షులుగా కార్యదర్శిగా, రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షులుగా,మహేశ్వరం మండల ఉద్యమ నాయకుల కో కన్వీనర్ గా, తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ను అరెస్ట్ చేసిన సమయంలో జరిగిన కేసులో కందుకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది ఏడు సంవత్సరాలు కోర్ట్ చుట్టూ తిరగడం జరిగింది.కెసిఆర్ జలదృశ్యంలో పార్టీ పెట్టిన తర్వాత కోదాడ నుండి మిర్యాలగూడ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. మిలీనియం మార్చి చేసినప్పుడు కాకి నరసింహ అరెస్టు అయి జైలుకు వెళ్లారు. గ్రామీణ అభివృద్ధి ప్రత్యేకించి కందుకూరు మండలంలో పర్యావరణ పరిరక్షణ, యువజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని గతంలో ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.

# చండీ హోమం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇందిరా పార్క్ వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం లో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు.అమృత ఉత్సవాలు 3 రోజులు నిర్వహించారు.ఆనంద గళ లలితామృతం/ అష్టోత్తర సిరి జ్యోతి పూజ/ ఆనంత అమృత చండీ యాగం - చేశారు. వేణు శ్యామ అమ్మ / కామాఖ్యా అమృతానంద శోధన సంస్థ ఈ వేడుకలు నిర్వహించారు

## హైదరాబాద్‌లో నటి రితు వర్మతో అజోర్ట్ ఆటమ్/వింటర్ '25 కలెక్షన్ లాంచ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రిలయన్స్ రిటైల్ యొక్క ప్రీమియం ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ బ్రాండ్ అజోర్ట్ తన ఆటమ్/వింటర్ 2025 కలెక్షన్ లాంచ్‌తో హైదరాబాద్‌కు పండుగ ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. నటి, స్టైల్ ఐకాన్ రితు వర్మతో కూడిన ప్రత్యేక ఇన్-స్టోర్ ఈవెంట్ ద్వారా ఈ లాంచ్‌ను ఘనంగా జరుపుకుంది. ఈ ఈవెంట్ అజోర్ట్ యొక్క సరత్ సిటీ క్యాపిటల్ మాల్, ఇనార్బిట్ మాల్ స్టోర్లలో జరిగింది. ఇది ఫ్యాషన్, పండుగలు అలాగే సమాజాన్ని కలిపిన ఒక ఉత్సాహవంతమైన రోజు. అజోర్ట్ యొక్క ప్రస్తుత కస్టమర్లతో కనెక్ట్ అవ్వడానికి, వారి అభివృద్ధి చెందుతున్న స్టైల్ కోసం రూపొందించబడింది. భారతదేశంలోని ఏకైక ఫ్యాషన్ నియో-స్టోర్‌గా, అజోర్ట్ గ్లోబల్ ట్రెండ్లను అత్యాధునిక సాంకేతికతతో, సమావేశకత యొక్క ధోరణితో మిళితం చేసి రిటైల్ అనుభవాన్ని మార్చేసింది. ఆటమ్/వింటర్ 25 కలెక్షన్ ఆ కథనాన్ని కొనసాగిస్తూ, ఎలివేటెడ్ ఫెస్టివ్ డ్రెస్సింగ్, మోడరన్ సిల్హౌట్లు మరియు సమకాలీన భారతీయ వార్డ్‌రోబ్ కోసం క్యూరేటెడ్ స్టేట్‌మెంట్ పీసెస్‌ను తీసుకువచ్చింది. ఈ సందర్భాన్ని గుర్తుచేసుకునేందుకు రితు వర్మ అజోర్ట్ సమాజంతో చేరి ఎక్స్‌క్లూసివ్ మీట్-అండ్-గ్రీట్ అనుభవాన్ని అందించింది. షాపర్లతో మాట్లాడుతూ, కొత్త కలెక్షన్‌ను అన్వేషిస్తూ, హైదరాబాద్ యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న స్టైల్ భావనను జరుపుకుంది. ఈ ఈవెంట్ రెండు స్టోర్ లొకేషన్లలో హోస్ట్ చేయబడింది. సరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో రిబ్బన్ కట్టింగ్ %ఁ% కస్టమర్ ఇంటరాక్షన్‌తో ప్రారంభమై, ఇనార్బిట్ మాల్‌లో ఫెస్టివ్ షోకేస్‌తో ముగిసింది.ఈ జరుపుకోలుకు వ్యక్తిగత టచ్ జోడిస్తూ, రితు వర్మ సంతకం చేసిన 25 అజోర్ట్ మగ్‌లను ఎంపిక చేసిన కస్టమర్లకు బహుమతిగా అందించారు. ఈ ఈవెంట్ అజోర్ట్ యొక్క కస్టమర్లతో మరింత మంచి సంబంధాలను నిర్మించేందుకు చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం షాపింగ్ అనుభవాన్ని మాత్రమే కాకుండా ఒక ఫ్యాషన్ సమాజాన్ని సృష్టిస్తుంది. స్టైల్, సాంకేతికత, వ్యక్తిగతీకరణను మిళితం చేసి, అజోర్ట్ ఇమ్మర్సివ్, ఆకాంక్షాపూరిత %ఁ% స్వాగతించే వాతావరణాన్ని అందిస్తుంది. దాని బ్రాండ్ వాగ్దానాన్ని నిజంగా ప్రతిబింబిస్తుంది – మీ సేఫ్ స్పేస్. ఈ సందర్భంగా అజోర్ట్ మార్కెటింగ్ హెడ్ ధవల్ దోషి మాట్లాడుతూ... "మా కస్టమర్లు మేము చేసే ప్రతి పనికి మా హృదయానికి చెరువులో ఉంటారు. అది ఫ్యాషన్ ప్రత్యేకత మాత్రమే కాదు, అజోర్ట్ యొక్క ప్రత్యేకతను గుర్తించి, దానిని వేడుకగా జరుపుకుంటున్న కస్టమర్ల గురించి. ఇలాంటి ఈవెంట్లు మా సమాజాన్ని అర్థవంతమైన రీతిలో కనెక్ట్ చేయడానికి, ఎంగేజ్ చేయడానికి, ప్రేరేపించడానికి సహాయపడతాయి" అన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ (డి) పోటీ

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సమితి ( టిఆర్ఎస్ (డి)) కంచర్ల మంజుషాను అభ్యర్థిగా నిలుపుతున్నామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పార్టీ నేతలతో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ లోగో, వెబ్సైట్ ,జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ,యువత, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశామని అన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. ఈ ఉప ఎన్నికను తాము అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ ప్రణాళికలను వివరిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో జాగృతి అధ్యక్షురాలు కవితతో కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థి నామినేషన్ వేస్తున్నందున ప్రజలు అండగా నిలవాలని కోరారు. గెలుపే లక్ష్యంగా తమ పార్టీ నేతలు పనిచేస్తారని నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు ముండ్లపూడి తేజ, మహిళా అధ్యక్షురాలు సింగరావి శ్యామల, ఉపాధ్యక్షులు సీత , యువజన ప్రధాన కార్యదర్శి కుమ్మరి బాలరాజు, ఉపాధ్యక్షుడు రమేష్, సభ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో మ్యాజిక్‌బ్రిక్స్ హోమ్ ఎక్స్‌పోకు అద్భుత స్పందన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ పోర్టల్ మ్యాజిక్‌బ్రిక్స్ నిర్వహించిన హోమ్ ఇంటీరియర్స్ మెగా ఎక్స్‌పోకు నగర ప్రజలు ఉత్సాహంగా స్పందించారు. గృహ యజమానులు, డిజైన్ ప్రేమికులు, ఇంటీరియర్ నిపుణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో దేశంలోని ప్రముఖ మరియు అభివృద్ధి చెందుతున్న ఇంటీరియర్ బ్రాండ్లు హోమ్‌లేన్, హోమ్‌లేన్ లక్సే, ఇంటీరియర్ ఫ్లస్, లివిన్ ఇంటీరియర్, డ్రీమ్ మాడ్యులర్, డిజైన్ ఇన్నోవేషన్, హోంవిజ్ ఇంటీరియర్స్, దిశా ఇంటీరియర్, స్టైల్స్ కిచెన్స్ ఒకే వేదికపై తమ ప్రత్యేక సొల్యూషన్లను ప్రదర్శించాయి. మాడ్యులర్ కిచెన్లు, వార్డ్‌రోబులు, ఫర్నిషింగ్స్, స్మార్ట్ హోమ్ టెక్నాలజీలు వంటి విభిన్న డిజైన్ ఆప్షన్లు ఆకట్టుకున్నాయి. మ్యాజిక్‌బ్రిక్స్ ఇన్‌సైట్స్ ప్రకారం, హైదరాబాద్ ఇప్పుడు దేశంలో అత్యంత డిజైన్-కాన్షస్ నగరాల్లో ఒకటిగా ఎదుగుతోంది. రూ.5%-%8 లక్షల పరిధిలోని గృహ యజమానులు ఫుల్ హోమ్ డిజైన్ సొల్యూషన్లను ఎంచుకుంటున్నారని తెలిపింది. లివింగ్ మరియు డైనింగ్ స్పేస్‌లలో అప్‌గ్రేడ్స్ పెరుగుతూ, ఇంటీరియర్ ఖర్చుల్లో 20 శాతం వాటా శాతంసాధిస్తున్నాయని వివరించింది. మ్యాజిక్‌బ్రిక్స్ సీఈఓ సుధీర్ పై మాట్లాడుతూ "హైదరాబాద్ నుంచి వచ్చిన స్పందన ఎంతో ఉత్సాహపరిచింది. బెంగళూరులో విజయవంతమైన ఎక్స్‌పోల తర్వాత ఇక్కడ కూడా అదే స్థాయి చురుకుదనం కనిపించింది. మా లక్ష్యం వినియోగదారులకు నమ్మదగిన బ్రాండ్లు, సరైన ధరలు, సులభ అనుభవం కల్పించడం. ఈ ఎక్స్‌పో వినియోగదారులను సరికొత్త బ్రాండ్లతో అనుసంధానం చేసింది" అన్నారు. ఎక్స్‌పోలో సందర్శకులు నిపుణుల కన్సల్టేషన్ సెషన్ల ద్వారా తమ కలల ఇంటిని రూపకల్పన చేసే మార్గాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పాల్గొన్న బ్రాండ్లకు ఇది మంచి లీడ్స్ సాధించడానికి, డిజైన్-అవేర్ ప్రేక్షకులతో మమేకం కావడానికి ఒక అద్భుత అవకాశం అయింది. హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసిన ఈ ఎడిషన్‌తో, మ్యాజిక్‌బ్రిక్స్ దేశవ్యాప్తంగా ఇలాంటి ఈవెంట్‌లను కొనసాగిస్తూ, వినియోగదారులు మరియు డిజైన్ ఇన్నోవేషన్ల మధ్య వారధిగా నిలవాలని సంకల్పించింది.

## యాంకర్ సుమ చేతుల మీదగా వారాహి సిల్క్స్ వార్షికోత్సవం పండగ ఉత్సవం ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ లోని వారాహి సిల్క్స్ లో అక్టోబర్ 10 నుండి 19 వరకు ఫ్యాషన్, సంప్రదాయ వేడుకల అద్భుతమైన 10 రోజుల వేడుక నిర్వహిస్తుంది, ఈ వేడుక ఆఫర్ లను సుమ కనకాల గారు, మణిదీప్ యెచూరి తో కలిసి ప్రకటించారు.లి వారాహి సిల్క్స్ మొదటి సంవత్సర యానివర్సరీ, పండగలు, వివాహ, దీపావళి ని పురస్కరించుకొని ఈ ఆఫర్లు ప్రకటించారు. దక్షిణ భారతదేశంలోనే గొప్ప చేనేత మరియు పండగ, పెళ్లి సొగసులకు అగ్రగామి గమ్యస్థానం వారాహి సిల్క్స్, ఈ సీజన్‌లో వారు 30,000 కంటే ఎక్కువ కొత్త చీరల, వివిధ డిజైన్లతో అపూర్వమైన ప్రదర్శనతో కస్టమర్లను అబ్బురపరచనుంది, అద్భుతమైన పెళ్లి సేకరణల నుండి ప్రత్యేకమైన పండుగ డిజైన్ల వరకు, ప్రతి సందర్భాన్ని మరపురానిదిగా చేయడానికి ముందుకు వచ్చారు అని లిసుమా కనకాలలి తెలిపారు. వారాహి సిల్క్స్ ఎల్లప్పుడూ చక్కదనం, హస్తకళ మరియు ప్రామాణికతకు ప్రదానం ఇస్తుంది. ఈ ఉత్సవం మా ప్రయాణాన్ని సాధ్యం చేసిన కస్టమర్‌లతో జరుపుకునే మార్గం" వారి వివిధ డిజైన్ లతో కాంచీపురం, బెనారసి, పట్టు వంటి మరిన్ని రకాలతో చీరలు అందిస్తున్నాం అని లివారాహి సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ మణిదీప్ యెచూరిలి అన్నారు. వేడుకకు అదనంగా, మా విలువైన కస్టమర్లకు నమ్మకశ్యం కాని పండుగ ఆఫర్లు, ప్రత్యేక బహుమతులను అందిస్తున్నాము: 15,000, అంతకంటే ఎక్కువ కొనుగోళ్లపై - ఉచిత 22 క్యారెట్ల బంగారు నాణెం పొందండి! అద్భుతమైన లక్కీ డ్రా కూడా నిర్వహిస్తునము గెలిచిన వారికి బహుమతులు గా: 1వ బహుమతి – 1 కిలో వెండి. 2వ బహుమతి – ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్ట్ ద్వారా బ్రైడల్ మేకప్. 3వ బహుమతి – ఫ్లాష్ షూట్ ద్వారా ప్రీ-వెడ్డింగ్ ఫోటోషూట్ అందిస్తాము అని ప్రకటించారు.ఈ మైలురాయిని గుర్తుచేసుకోవడానికి, మేనేజింగ్ డైరెక్టర్ మణిదీప్ యెచూరి అగ్రశ్రేణి ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టైలిస్టులు మరియు క్లయింట్ లతో సందడి వాతావరణంగా మార్చారు, వారు కొత్త పండుగ కలెక్షన్‌లో ప్రత్యేకమైన ఫస్ట్ లుక్‌ను పొందుతారు.!

## మానసిక ఆరోగ్యమే మహా భాగ్యం

### సీనియర్ హోమియో వైద్యుడు డా. దుర్గాప్రసాద్ రావు గన్నంరాజు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ' నిత్యహోమియోపతి ' , కాచిగూడ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ హోమియోపతి వైద్యుడు డా. గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ .. ప్రజల్లో మానసిక ఆరోగ్యం మరియు మానసిక స్థితి పట్ల అవగాహన కల్పించి , మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతతో పాటు చుట్టూ ఉన్న అపోహలను తొలగించడం చాలా ముఖ్యం అన్నారు. ఇది మన భావోద్వేగ , మానసిక మరియు సమాజ శ్రేయస్సులతో కూడి , మనం ఎలా ఆలోచిస్తామో , ఎలా అనుభూతి చెందుతామో ,ఎలా ప్రవర్తిస్తామో ? అవి మనపై ప్రభావం చూపుతాయని, మానసిక ఆరోగ్యం దెబ్బతినడం వల్ల తద్వారా ఏర్పడే వైకల్యాలు అనేకం ఉన్నాయని ఉదా. ఆందోళన , నిరాశ , మానసిక సమతుల్యత లోపించిన రుగ్మతలు , ఉన్మాదం , మతి భ్రమణం , భయ భ్రాంతులు , నిద్ర రుగ్మత , న్యూనతాభావం , వ్యసనం ము.వి , ఎంతో మందిని వేధించే ప్రధాన మానసిక సమస్యలని పేర్కొన్నారు. మానసికంగా బాగా లేకపోవడం ఒక సామాజిక కళంకంగా భావించి , చాలామంది వైద్యుడిని సంప్రదించడానికి ముందుకురాకపోవడం వల్ల కొన్ని సార్లు సమస్య తీవ్రతరం అవుతుందని ఆందోళన వెలిబుచ్చారు. మానసిక అనారోగ్యానికి హోమియోపతి వైద్య చికిత్స ఎంతో అనువైనదని, ఈ విధానంలో రోగి శారీరక , మానసిక లక్షణాలను పరిగణనలోనికి తీసుకొని చికిత్స అందిస్తారని, అర్హత కలిగిన హోమియో వైద్యుడిని సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే ఖచ్చితమైన , మెరుగైన ఫలితాలు ఉంటాయని డా.దుర్గాప్రసాద్ రావు తెలియజేసారు.

# నగర వ్యాప్తంగా మిషన్ మోడ్‌లో రోడ్డు సేఫ్టీ డ్రైవ్

## - వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం

## - రాత్రిపూట కూడా కొనసాగుతున్న పనులు - నేటి వరకూ 14,675 గుంతలను పూడ్చివేత



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, నగర పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ వంవమ్మంగా సాగుతుంది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వంద శాతం గుంతలు పూడ్చడం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.
కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్



చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. అక్టోబర్ 11వ తేదీ నాటికి నగరంలో మొత్తం 16,995 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 14,675 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 782 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 369 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.
జోన్ల వారీగా వివరాలు:ఎల్.బి.నగర్ జోన్‌లో 2,853 గుంతను, చార్మినార్ జోన్‌లో 2,308 ,ఖైరతాబాద్ జోన్‌లో 2,079, శేరిలింగంపల్లి జోన్‌లో 1,621 ,కూకట్‌పల్లి జోన్‌లో 2,371, సికింద్రాబాద్ జోన్‌లో 3443 మొత్తం 14,675 గుంతలను పూడ్చడం జరిగింది.
వర్షాలు తగ్గుముఖం పట్టడంతో , నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా , ట్రాఫిక్ జామ్ లు కాకుండా రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామనిజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.


# కెపిహెచ్‌బిలో టీ వైబ్ రెండవ ఔట్‌లెట్ ప్రారంభం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో విజయవంతంగా కొనసాగుతున్న టీ వైబ్ తన రెండవ ఔట్‌లెట్‌ను కెపిహెచ్‌బి కాలనీలో శనివారం ప్రారంభించింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎస్ఆర్‌కె భగవాన్ హాజరై ఆయన చేతుల మీదుగా అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. నగరవాసులకు ఒత్తిడిని అధిగమించి ఉల్లాసపరుచుటకు తమ ఉత్పత్తి సరికొత్త ఉత్సాహం ఇస్తుందని ఫౌండర్ వెంకట్ వర్ధినేని తెలిపారు. తన వ్యాపార అభివృద్ధిలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని ప్రకటనలో తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తెలంగాణ ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ నియోజకవర్గంలో పార్టీ తరఫున కొనసాగుతున్న ఎన్నికల సన్నాహాలు, ప్రజల అభిప్రాయాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రితో సమాలోచనలు జరిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు, అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలపై విశ్లేషణాత్మకంగా చర్చించారని సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నవీన్ యాదవ్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించి, ప్రజల ఆశీర్వాదంతో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ భవనాలు ప్రారంభం






హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ సౌత్ లోని అభయ సీనియర్ సిటిజన్ భవనం, వెల్ఫేర్ అసోసియేషన్ భవనాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చింతల సురేందర్ యాదవ్, అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, సతీష్ యాదవ్, నాయకులు, సీనియర్ సిటిజన్స్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెద్దల అండ నాకు బలాన్ని ఇస్తుంది - నవీన్ యాదవ్

- కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం వచ్చినందుకు అభినందనలు...
- ఘన విజయం సాధిస్తామని రాములు నాయక్ భరోసా



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. మూడు దశాబ్దాలుగా నేను చేసిన ప్రజా సేవను గుర్తించి జూబ్లీహిల్స్‌కు జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ హైకమాండ్ నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నా ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటు పలు పదవుల ద్వార ప్రజాలకు సేవలు అందిస్తున్న పార్టీ పెద్దల అండ నాకు ఎంతో బలాన్ని ఇస్తుందని ఆ పార్టీ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. తనకు టికెట్ లభించిన సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు రాములు నాయక్‌ను తన నివాసంలో నవీన్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం రాములు కాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా ప్రజా పాలన దిశగా ముందుకు సాగుతుంది. రానున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని భరోసా ఇస్తు నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# చిలకలగూడా, పిలోస్కర్ కాలనీలో పరిమితులు మించి నిర్మాణాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ చిలకలగూడా లో పరిమితులు మించి నిర్మాణం. చిలకలగూడా గాంధీ చౌరస్తా వెనకాల అనధికారంగా స్థానిక చోటామోటా నాయకులను అడ్డం పెట్టుకొని ఎటువంటి ప్రభుత్వ పరిమితులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా ఫ్లోర్ నిర్మిస్తున్నారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. మరొకటి సీతాఫలమండిలోని పిలోస్కర్ కాలనీలో రైల్వే ట్రాక్ పక్కనే పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జీవిత సాఫల్య పురస్కారంను అందుకున్న ప్రొద్దుటూరి ఝూన్సీ శామ్యూల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యు.ఎన్.ఓ.లోని యునెస్కో పిలుపుమేరకు ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొద్దుటూరి ఝూన్సీ శ్యాముల్ ప్రత్యేకంగా ముఖ్య అతిథుల చేతులమీదుగా జీవిత సాఫల్య పురస్కారం-2025 అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు,నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రొద్దుటూరి ఝూన్సీ శామ్యూల్‌కు "జీవిత సాఫల్య పురస్కారం -2025 "అవార్డును అందజేసి శాలువాకప్పి,ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రొద్దుటూరి ఝూన్సీ శామ్యూల్ మాట్లాడుతూ ఆల్ ఇండియా క్రిష్టియన్ స్కూల్‌లో తాను ఓ టీచర్‌గా విద్యార్థిని,విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి, యునెస్కో,ఫెడరేషన్లు ప్రత్యేకంగా తనకు జీవిత సాఫల్య పురస్కారంను అందజేసి,ఘనంగా సత్కరించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ శంకర్ లుక్,ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 12న ప్రపంచ ఆర్థరైటిస్ డే

## సకాలంలో రోగనిర్ధారణతో మీ కలలను సాకారం చేసుకోండి: డాక్టర్ ఎస్ భావన



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రపంచ ఆర్థరైటిస్ డే" ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న గమనించబడుతుంది. ఆర్థరైటిస్ యొక్క ప్రాముఖ్యతను ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా హైలైట్ చేయడానికి మరియు దాని ప్రభావం గురించి అవగాహన పెంచడానికి ఇది ఒక సందర్భం. ఈ సందర్భంగా, గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బి నగర్, ఆర్థరైటిస్కు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వివిధ రుమాటిక్ వ్యాధులపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక సెషన్ ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణకర్ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్లోని క్లినికల్ ఇమ్యునాలజీ అండ్ రుమటాలజీ విభాగాన్ని స్థాపించిన కన్సల్టెంట్ రుమటాలజీ డాక్టర్ ఎస్. భావన, ఆర్థరైటిస్తో లభించే ఆటో ఇమ్యునిటీ మరియు రుమాటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆర్థరైటిస్ రోజు యొక్క థీమ్ "మీ కలలను సాధించండి", ఈ ఇబ్బందులు పడుతున్నా వారందరికీ శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది: సకాలంలో రోగ నిర్ధారణ మరియు తగిన చికిత్స, జీవితానికి మార్గం సుగమం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వ్యక్తులు వారి కలలు మరియు ఆకాంక్షలను పరిమితులు లేకుండా కొనసాగించడానికి శక్తినివ్వడం. ఆర్థరైటిస్ మరియు ఇతర రుమాటిక్ వ్యాధుల రోగ నిర్ధారణ మరియు నిర్వహణకు సంబంధించి సాధారణ ప్రజల మధ్య మరియు వైద్యుల మధ్య అవగాహన ఉపశీర్షిక. భారతదేశం గణనీయమైన రుమాటిక్ వ్యాధి భారాన్ని కలిగి ఉంది. ఇది భారతదేశ జనాభాలో సుమారు 25-30% మందిని ప్రభావితం చేస్తుందని అంచనా. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ( ఆర్ ఏ), ఫైబ్రోమైయాల్జియా, మృదు కణజాల రుమాటిజం, మరిన్ని ఇటువంటి దీర్ఘకాలిక పరిస్థితులతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఈ వ్యాధులు వ్యక్తులు మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. జీవన నాణ్యతను ప్రభావితం చేస్తాయి మరియు ముఖ్యమైన సామాజిక ఆర్థిక సవాళ్లను ప్రదర్శిస్తాయి. సెషన్లో నొక్కిచెప్పిన ముఖ్య సిఫార్సులలో కీళ్ల వాపులు యొక్క ప్రారంభ సంకేతాలను గుర్తించడం. మూల్యాంకనం మరియు రోగ నిర్ధారణ కోసం వెంటనే వైద్య సలహా తీసుకోవడం, సూచించిన చికిత్సలకు స్థిరంగా కట్టుబడి ఉండటం మరియు క్రమంగా తదుపరి సందర్శనలను నిర్ధారించడం వంటివి ఉన్నాయి. ప్రారంభ మరియు సమర్థవంతంగా నిర్వహించబడినప్పుడు, ఆర్థరైటిస్ మరియు ఇతర రుమాటిక్ వ్యాధులతో ఉన్న వ్యక్తులు నొప్పి లేని, చురుకైన జీవితాలను గడుపుతారు మరియు వారి ఆశయాలను సాధిస్తారు.

గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్ నుండి ముఖ్య సందేశాలు:రుమటాయిడ్ ఆర్థరైటిస్ యొక్క ప్రారంభ సూచికలను గుర్తించండి.

-ప్రారంభ వైద్య సంప్రదింపులకు ప్రాధాన్యత ఇవ్వండి

సాధారణ మందుల కట్టుబడి ఉండటానికి కట్టుబడి ఉండండి

-సవరించబడిన జీవనశైలిని స్వీకరించండి

ఆసుపత్రిలో కొనసాగుతున్న నిబద్ధతను వ్యక్తం చేస్తూ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరునాకర్ రెడ్డి ఇలా అన్నారు. "గ్లెనిగల్స్ లో, మా దృష్టి ఎల్లప్పుడూ రోగి- కేంద్రీకృత సంరక్షణపైనే ఉంది. మా వైద్యుల అంకితభావం, అధునాతన రోగ నిర్ధారణలు మరియు స్థిరమైన సమాజ ప్రోత్సాహం ద్వారా, రుమాటిక్ వ్యాధుల భారం గురించి అవగాహన పెంచాలని మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడాలని మేము కోరుకుంటున్నాము. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆటో ఇమ్యూన్ రుమాటిక్ వ్యాధుల కోసం మేము ప్రత్యేక స్క్రీనింగ్ ప్యాకేజీని ప్రారంభించాము, ఇది ఇప్పుడు మా ఆసుపత్రిలో అందుబాటులో ఉంది."

గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బి నగర్, రోగి విద్య మరియు ఆరోగ్య సంరక్షణకు దాని అచంచలమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ ప్రపంచ ఆర్థరైటిస్ రోజు ప్రతి ఒక్కరూ ప్రారంభ లక్షణాల కోసం స్క్రీనింగ్ గురించి చురుకుగా ఉండాలని మరియు ప్రారంభ ప్రారంభ దశలో నిపుణుల సంరక్షణను పొందాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో పబ్బతి శ్రీకృష్ణ



హిమాయత్ నగర్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించడంలో 22 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో 3 పర్యాయాలు అధికారంలో ఉన్న బిజెపి పూర్తిగా వైఫల్యం చెందాయాని సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరశురాజ్ విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దశాబ్దాలుగా విద్యార్థి, యువజన తెలంగాణ సామాజిక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన పోరాట యోధుడు పబ్బతి శ్రీకృష్ణను 54 తెలంగాణ పౌర ప్రజా సంఘాలు ఏకగ్రీవంగా బలపరిచినట్లు తెలిపారు. శుక్రవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పబ్బతి శ్రీకృష్ణతో కలసి ఆయన మాట్లాడారు. దేశంలో అల్ప సంఖ్యాకులయిన అగ్రవర్ణాల పెత్తనమే నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను భహుళ జాతి కంపెనీలకు అమ్ముకుంటు, బడుగు బలహీన వర్గాలకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని అన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం లేదన్నారు. పబ్బతి శ్రీకృష్ణ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళితులను, బహుజనులను గుర్తించడం లేదన్నారు. అందరం ఏకమై ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం సాధించి దళిత బహుజన ప్రజాస్వామిక తెలంగాణకు బాటలు వేస్తామన్నారు. ఈ సమావేశంలో ఫ్రంట్ నాయకులు ఎస్.ప్రసాద్, రవి కుమార్, నరేందర్, రాంబాబు, నాగ భూషణం, పగడాల ఎల్లన్న, తెప్ప అరుణ, రత్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటీన్ల గురించి అందరికీ అవగాహన అవసరం - పౌల్ట్రీ ఇండియా, ఐపీఈఎంఏ ఆధ్వర్యంలో వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి ఒక్కరికీ ప్రోటీన్లపై అవగాహన ఉండాలని, శరీరానికి తగిన పోషణ, ఆరోగ్యం ఉండాలంటే కోడిగుడ్లు తినాలని వక్తలు పిలుపునిచ్చారు. పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025 ను నిర్వహించారు. మన దేశంలో పెరుగుతున్న ప్రోటీన్ లోపాన్ని అరికట్టాలన్నా.. అందరికీ అందుబాటులో, తక్కువ ధరలో పోషకాహారం ఇవ్వాలన్నా కోడిగుడ్ల పాత్ర కీలకమని అవగాహన కల్పించారు. ప్రకృతి అందించిన సంపూర్ణ ఆహారంగా నిపుణులు చెప్పే కోడిగుడ్లలో అత్యంత నాణ్యమైన ప్రోటీన్లు, విటమిన్లు, అవసరమైన మినరల్స్ అన్నీ ఉంటాయని, అందువల్ల అన్ని వయసుల వారికీ.. అంటే పిల్లల నుంచి పెద్దలు, వృద్ధులు, అనారోగ్యం నుంచి కోలుకునే రోగుల వరకు అందరికీ ఇవి అత్యంత ఉత్తమమైన ఆహారమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్‌కు చెందిన కె.జి. ఆనంద్, ప్రత్యేక అతిథిగా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్ శుశ్రుత కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, మన దేశం ప్రపంచంలోనే గుడ్ల ఉత్పత్తిలో రెండోస్థానంలో ఉన్నా.. 2024 సంవత్సరంలో వార్షిక తలసరి వాడకం కేవలం 103 గుడ్లేనని, ఇది ప్రపంచ సంగటులో సగం కన్నా తక్కువని చెప్పారు. వరల్డ్ ఎగ్ డే లాంటి సందర్భాల్లోనైనా దీనిపై అత్యవసరంగా అవగాహన పెంపొందించాల్సిన అవసరం దీనివల్ల తెలుస్తోందని, ప్రతి భారతీయుడూ మెరుగైన ఆరోగ్యం, పోషకాల కోసం తమ రోజువారీ ఆహారంలో గుడ్లను చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో చాలా ఎక్కువగా ఉన్న ప్రోటీన్ లోపాన్ని అధిగమించాలంటే పోషకాలు మెండుగా ఉండి, అందరూ భరించగలిగే ధరలో అందుబాటులో ఉన్న కోడిగుడ్లపై దృష్టిపెట్టాలని, వీటి వాడకం వల్ల ఎదుగుదల, రోగనిరోధక శక్తి, సమగ్ర ఆరోగ్యం సమకూరడంతో



పాటు అన్ని సామాజిక ఆర్థిక తరగతుల్లోనూ పోషకాహార లోపం తగ్గుతుందని అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నవంబర్ 26-28 తేదీల మధ్య దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ అయిన పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో 2025 17వ ఎడిషన్‌ను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఐపీఈఎంఏ ప్రకటించింది. ఈ ఎక్స్‌పోలో 50 దేశాలకు చెందిన 500 మంది ఎగ్జిబిటర్లు, 50 వేల మందికి పైగా సందర్శకులు పాల్గొంటారు. పౌల్ట్రీ బ్రీడింగ్, ఆటోమేషన్, వెటెరినరీ సైన్స్, సుస్థిర ఫార్మింగ్ లాంటి విషయాల్లో వస్తున్న అత్యాధునిక ఆవిష్కరణల గురించి ఇందులో చర్చిస్తారు. అలాగే నవంబర్ 25న ఒక ప్రత్యేక నాలెడ్జ్ డేను హైదరాబాద్ నోవోటెల్‌లో నిర్వహిస్తారు. ఇటీవలి కాలంలో కోళ్లకు వస్తున్న వ్యాధులు, మేత విషయంలో పరిష్కారాలు, ఈ రంగంలో కెరీర్ అవకాశాలు తదితర అంశాలపై నిపుణులతో సెమినార్లు ఉంటాయి. కార్యక్రమంలో వెట్ కాలేజి డీన్ డాక్టర్ ఉదయ్, ఎపెడా ఏజీఎం ఆర్.పి. నాయుడు, ఎఫ్ఎస్ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్ రెడ్డి, పి. చక్రధరరావు, పౌల్ట్రీ ఇండియా, సురేష్ చిట్టూరి శ్రీనివాస ఫార్మ్స్, ఎన్ఈసీసీకి చెందిన డాక్టర్ బాలస్వామి , డాక్టర్ శ్రీనివాస్ రామరాజు సీనియర్ పౌల్ట్రీ కన్సల్టెంట్ పాల్గొన్నారు.

## కొంత మంది వల్లే ప్రభుత్వ వైద్య రంగం నిర్వీర్యం

### ఏ ఐ టి యు సి నాయకులు వి.ఎస్.బోస్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కొంతమంది డాక్టర్లు, అధికారులే ప్రభుత్వ వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఎఐటియుసి జాతీయ సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్ విమర్శించారు. చాలమంది ప్రభుత్వ డాక్టర్లకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో భాగస్వామ్యం ఉండడంతో తమ స్వార్ధం కోసం ఈ వ్యవస్థను నీరు గార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు శనివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభలను వి.ఎస్.బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం, విద్య అందాలంటే ఈ రెండు ప్రధాన రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని ఇందుకు రాష్ట్రప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వైద్యరంగంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులతో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కనీస వేతనాలను కూడ ఇవ్వకుండ తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ యూనియన్ ను మరింత బలోపేతం చేసేందుకు సభ్యులందరూ కృషి చేయాలని సూచించారు. అంతకు మందు యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి యూనియన్ జండా ఆవిష్కరించగా, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి కార్యదర్శి నివేదక ప్రవేశ పెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మహా సభల్లో యూనియన్ కార్యనిర్వహక అధ్యక్షులు వి. వేణు కుమార్, ఉపాధ్యక్షులు ఎం.సి.ఎస్ రాజు, ఎం.ఎస్. మూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు శ్రీనివాస చారి, నర్సయ్య, కోశాధికారి శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కూతురు కోసం... - ఆపన్నహస్తం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపు



చందానగర్,మేజర్ న్యూస్ : పిల్లలకు జ్వరం వస్తేనే తల్లిదండ్రులు తట్టుకోలేరు. అలాంటిది తమ కూతురికి రెండు కిడ్నీలు పాడయ్యాయని వాటిని మారిస్తే తప్ప తన కూతురు బతకదని తెలిసి.. చేతిలో డబ్బులు లేనప్పుడు ఆ తల్లి ఆవేదన మాటల్లో చెప్పలేనిది. అలాంటి పరిస్థితి రామచంద్రపురం బీరంగూడకు చెందిన సత్యనారాయణ,పుష్పలత ల కూతురు ప్రగ్యా శ్రీ కి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. ఆసుపత్రికి తీసుకెళ్తే రెండు కిడ్నీలు పాడయ్యాయని.. వాటిని మారిస్తేనే తమ కూతురు బతుకుందని వైద్యులు సూచించారన్నారు. చికిత్స కోసం అప్పులు చేశామని, బంధువులు,స్నేహితులు ఆర్థిక సహాయం చేశారని, అయినా అవి సరిపోవడం లేదన్నారు. ఇప్పుడు చేతిలో డబ్బు లేని ఆ దంపతులు కూతురి జీవితం కోసం ఆవేదన చెందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబాన్ని ఆదుకోని.... తన కూతురుకి పునర్జన్మనివ్వాలని ఆ దంపతులు దాతలు ఎవరైనా తమకు తోచినంత సహాయం చేసి తమ కూతురు ని కాపాడాలని వేడుకుంటోంది. ఆ కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తోంది. 9494242655..నెంబర్ కు గూగుల్ పే,ఫోన్ పే గాని చేయాలనీ ప్రగ్యా శ్రీ తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ స్నాతకోత్సవం - విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం







హైదరాబాద్, మేజర్ న్యూస్ : అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో అండర్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2019, పోస్ట్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2021 విద్యార్థుల కోసం స్నాతకోత్సవం వేడుకను జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్న భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి హాజరయ్యారు. విశిష్ట అతిథిగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పీవీ నందకుమార్ రెడ్డి విచ్చేశారు. వీరిద్దరూ ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్ డిగ్రీలను ప్రదానం చేశారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి విద్యార్థులను అభినందించారు. డీన్ డాక్టర్ కే మనోహర్, సీఓఓ అపర్ణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 34 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. 2012లో స్థాపించబడినప్పటి నుంచి అపోలో మెడికల్ కాలేజ్ నుంచి 700 మందికి పైగా విద్యార్థులు పట్టభద్రులయ్యారు. ఆలుమ్నీ విద్యార్థుల్లో 90 శాతం మంది దేశంలోని వివిధ మెడికల్ కాలేజీలలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు సాధించారు. సైకియాట్రి విభాగానికి చెందిన పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్ అనుదీప్ సుబ్బారావు, డాక్టర్ జీ నవ్య రెడ్డి వరుసగా విశ్వవిద్యాలయ స్థాయిలో 3వ, 5వ ర్యాంకులు సాధించారు. పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఐదుగురుకు పైగా డీఎం, డీఎన్బీ, ఎంసీహెచ్ ప్రోగ్రామ్‌లలో సీట్లు సాధించారు. ప్రతిష్ఠాత్మక చైర్మన్ మెడల్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి గోల్డ్ మెడల్, డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ స్మారక గోల్డ్ మెడల్ (డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ స్మారకార్థం ఈ అవార్డు ఏర్పాటు చేశారు) ఉత్తమ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థి అవార్డు అఫ్రీన్ బేగమ్ కు ప్రదానం చేశారు. ఉత్తమ పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థి అవార్డు ప్రతిష్ఠాత్మక చైర్మన్ మెడల్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి గోల్డ్ మెడల్ సైకియాట్రి విభాగానికి చెందిన డాక్టర్ అనుదీప్ సుబ్బారావుకు ప్రదానం చేశారు.

## దక్షిణ భారతదేశంలో తొలి లివింగ్ విల్ క్లినిక్‌ను ప్రారంభించిన స్పర్శ్ హాస్పిస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వరల్డ్ హాస్పిస్ అండ్ ప్యాలియేటివ్ కేర్ డే సందర్భంగా హైదరాబాద్‌లో స్పర్శ్ హాస్పిస్ తమ విప్లవాత్మకమైన "లివింగ్ విల్ క్లినిక్"ను ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలో మొదటి అడ్వాన్స్ కేర్ ప్లానింగ్‌కు అంకితమైన కేంద్రం కావడం విశేషం. ఈ క్లినిక్ ఉద్దేశ్యం జీవితాంతం వైద్యం ఎలా కొనసాగాలన్న అంశంపై రోగులు తమ అభిప్రాయాలను చట్టపరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడం. ఇది ఈ ఏడాది హాస్పిస్ డే థీమ్ అయిన "ప్రతి ఒక్కరికీ చివరి దశలో కూడా సానుభూతి, సౌకర్యం, గౌరవం కలిగిన వైద్య సేవలు అందాలన్న హామీని నిజం చేయడం"కి అనుగుణంగా ఉంది.స్పర్శ్ హాస్పిస్ లివింగ్ విల్ క్లినిక్‌లో రోగులకు కన్సల్టేషన్లు, చట్టపరమైన మార్గదర్శకాలు, కౌన్సెలింగ్ సేవలు అందించబడతాయి. ప్యాలియేటివ్ కేర్ వైద్యులు, సైకాలజిస్టులు, అడ్వాన్స్ కేర్ ప్లానింగ్‌లో శిక్షణ పొందిన నిపుణులు ఈ సేవలను అందిస్తారు. రోగుల అభిప్రాయాలు సరైన పద్ధతిలో లిఖిత పూర్వకంగా నమోదు అవ్వడానికి, సాక్ష్యాలతో పాటు వైద్య బృందాలకు అందుబాటులో ఉండేలా చూడడం ఈ క్లినిక్ ప్రధాన లక్ష్యం. ప్రతి మనిషికి తన వైద్యం గురించి నిర్ణయం తీసుకునే హక్కు ఉంది. ఆ హక్కును గౌరవించే దిశలో లివింగ్ విల్ క్లినిక్ ఒక ముందడుగు," అని స్పర్శ్ హాస్పిస్ ఫౌండర్ ట్రస్టీ డా. ఎం. సుబ్రహ్మణ్యం తెలిపారు. "నా చివరి దశ వైద్యం ఎలా ఉండాలో ముందుగానే నేను చెప్పే నిర్ణయం." రోగులకు స్పష్టతను, కుటుంబాలకు మనశ్శాంతిని ఇస్తాయి. మా బృందం ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూ, వారి ఆకాంక్షలు చట్టబద్ధంగా నమోదు అయ్యేలా సహాయం చేస్తుంది" అని చెప్పారు. ఈ క్లినిక్ ద్వారా వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచే దిశగా కృషి చేస్తామని తెలిపారు. "వరల్డ్ హాస్పిస్ అండ్ ప్యాలియేటివ్ కేర్ డే సందర్భంగా, గత 14 ఏళ్లలో 14,000 మందికి గౌరవప్రదమైన చివరి దశ సేవలు అందించిన స్పర్శ్ప్రయాణాన్ని మేము జరుపుకుంటున్నాం. ఈ క్లినిక్ మా మిషన్‌లో మరో ముఖ్యమైన మైలురాయి," అని స్పర్శ్ హాస్పిస్ ఫౌండర్ ట్రస్టీ జగదీష్ రామదుగు అన్నారు. ఈ లివింగ్ విల్ క్లినిక్ ప్రారంభం స్పర్శ్హాస్పిస్ చేపట్టిన ఇతర సామాజిక కార్యక్రమాలతో సరిసమానంగా ఉంది. కమ్యూనిటీ అవుట్‌రీచ్, కేర్ గివర్ సపోర్ట్ ప్రోగ్రాములు, ప్రొఫెషనల్ ట్రైనింగ్ కార్యక్రమాలతో పాటు రాబోయే రోజుల్లో నెలనెలా క్లినిక్స్, వర్క్‌షాప్‌లు, ప్రభుత్వ ఆరోగ్య శాఖలతో సంయుక్తంగా అడ్వాన్స్ కేర్ ప్లానింగ్‌ను ప్రామాణిక వైద్య విధానాల్లో చేర్చే ప్రయత్నాలు కొనసాగిస్తామని సంస్థ తెలిపింది.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



చందానగర్,మేజర్ న్యూస్ : చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9 న లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్‌ఫారంపై గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా..సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ..శనివారం మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 45 నుండి 50 సంవత్సరాలు ఉంటాయని వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాందేవ్ హాస్పిటల్స్‌లో మోనోపాజ్ పై అవగాహన కార్యక్రమం

### మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష : కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలంగా ఉంటాయని, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం వల్ల కుటుంబ సభ్యులందరి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష అని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శనివారం నేషనల్ బెనిఫిట్స్ సంస్థ ఆధ్వర్యంలో, సిఎస్ఆర్ నిధులతో రాందేవ్ హాస్పిటల్స్ లో మోనోపాజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, డైరెక్టర్ డాక్టర్ కరుణాకర్, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఛాయా, నేషనల్ బెనిఫిట్స్ సంస్థ విజయ, డాక్టర్ లక్ష్మీ, రాజేంద్రప్రసాద్ లతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళల్లో మోనోపాజ్ దశలో కలిగే శారీరక, మానసిక మార్పులపై మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. మహిళలు ఈ దశలో ఎదుర్కొనే మార్పులను అర్థం చేసుకొని సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు గైనకాలజీ సంబంధిత పరీక్షలు, మమోగ్రామ్ టెస్టులు కూడా నిర్వహించారు. రాందేవ్ హాస్పిటల్స్ వైద్యులు, నిపుణులు మోనోపాజ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జీవనశైలిలో చేయవలసిన మార్పుల గురించి మహిళలకు వివరించారు.

## విద్యార్థులకు అవోపా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆర్థికసాయం...




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న ప్రతిభావంత విద్యార్థులకు ఏపీ ఆవోపా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేసింది. శనివారం పంజగుట్టలోని వివైఎస్‌ప్రొ భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణలోని దాదాపు 16 పట్టణాలకు చెందిన విద్యార్థులను అవోపా గుర్తించి ఈ సహాయం అందజేస్తోందన్నారు. స్థానిక ఆవోపా ప్రతినిధులతో పాటు అవోపా కమిటీ విద్యార్థులను వడబోసి ఉత్తమ విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేస్తోందని వివరించారు. విద్యార్థులు చెల్లించే ఫీజులో సగం స్థానిక అవోపాలు చెల్లించగా మిగతా సగం ఏపీ అవోపా ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమకూర్చుతుందని తెలిపారు. 2009లో సీఏ బెల్డీ, ట్రస్టీలు స్థాపించిన ఈ సంస్థ ప్రారంభం నుంచీ ప్రతి సంవత్సరం విద్యార్థులకు నగరంలో జరిగే కార్యక్రమాల్లో ఆర్థిక సహాయం అందజేస్తోందని వివరించారు. అంతేకాక ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థుల ప్రయాణ, ఇతర ఖర్చులు కూడా ట్రస్టే భరిస్తుందన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో చదవాలని అప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి వెళ్లేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి వాసవి అకాడమి అధ్యక్షుడు పెండేకంటి రామ్మోహన్‌రావు, సముద్ర గ్రూప్ సీఎండీ గుండా మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపీ అవోపా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు సీఏ బెల్డి శ్రీధర్, మేనేజింగ్ ట్రస్టీ జి.నంబెర్‌మల్లు, ట్రెజరర్ లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు మేడా నర్సింహులు, దాతలు, అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాహార ప్రాముఖ్యతను తల్లులు, గర్భిణీలంతా గుర్తించాలి

నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11): పోశకాహార ప్రాముఖ్యతను గర్భిణీలు, తల్లులంతా గుర్తించాలని నందిగామ మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి కోరారు. పోశకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో తమ ఆరోగ్యంతో పాటు తమ పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, సౌభాగ్యల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి ముఖ్య అతిథిగా హాజరుకాగా గ్రామానికి చెందిన గర్భిణీలు, తల్లులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ గర్భినీలు, తల్లులంతా పోశక విలువలు కలిగిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పాలు, గుడ్డు తీసుకోవాలని సూచించారు. పోశకాహారంతో తమ చిన్నారుల్లో రోగనిరోదక శక్తి పెరిగి వ్యాధుల బారినపడకుండ నిలువరించవచ్చని తెలిపారు. తల్లులు, గర్భిణీలు సమతుల ఆహారం తీసుకొని తమ బిడ్డల ఆరోగ్య ఎదుగుదలకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీలు, చిన్నారుల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

### హనుమాన్,గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు...

## చాంద్ పాషా రూ.50 వేల విరాళం



కొండాపూర్,మేజర్ న్యూస్ : అరవీటి కోట గ్రామం (రాచెర్ల మండలం) గ్రామంలో గల నూతనంగా హనుమాన్,గణపతి ఆలయాలలో నవంబర్ 11 నుంచి 13 ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, దేవాలయ ప్రారంభ కార్యక్రమాలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని గ్రామస్తులు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషాను కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయం,విగ్రహ ప్రతిష్ఠాపన కోసం షేక్ చాంద్ పాషా రూ.50 వేలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తాను ఎప్పుడూ సహకరిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృత్ఙతలు తెలిపారు. చాంద్ పాషా ను కలిసిన వారిలో విశ్వహిందు పరిషత్ ఏపీ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ఇస్మాయిల్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు




మియాపూర్,మేజర్ న్యూస్ : విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు సామాజిక బాధ్యతగా రోడ్డుపై గుంతలు పూడ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కూడళ్ల వద్ద రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి. సామాజిక బాధ్యతగా వాటిని పూడ్చారు. మియాపూర్ పరిధిలోని సెవెన్ హిల్స్ రెస్టారెంట్ వద్ద గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్డుపై వాహనదారుల ఇబ్బందులు గమనించిన ట్రాఫిక్ పోలీసులు మట్టి, కంకర కలిపి గుంతలను పూడ్చారు. గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు నలుగురికి ఆదర్శంగా నిలిచారు.